
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 17, జూన్ 2025 16 పేజీలు




# విద్యా శాఖలో చెదపురుగు

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని...

20వేలు లంచం తీసుకుంటూ ఏసీబికి చిక్కిన వైనం..

జిల్లా విద్యా శాఖ పై మాయని మచ్చ...

జిల్లా విద్యాశాఖలో తీవ్ర అలజడి రేపిన ఏసీబీ దాడి...

అక్రమార్కుడి పాపం పండిందంటున్న ఉపాధ్యాయ సంఘాలు.

6 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : అఆ ల ఓనమాలు నేర్పించాల్సి న ఆ శాఖ అక్రమాల బాట పట్టింది... బడిలో భావి భారత పౌరుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సి న ఆ శాఖ కమిషన్ల ఖార్ఖానాగా మారింది..ఇటీవల పదవ తరగతి ఫలితాల ఉత్తీర్ణతలో ఈ సారు సేవలు ఆహా ఓహో అంటూ..ఈ ఉత్తముడికి జిల్లా స్థాయి అధికారి యంత్రాంగం బ్రాహ్మ రథం పట్టిన సంగతి మరువక ముందే ఏసీబీ అధికారుల వలలో చిక్కి ఆ శాఖ పరువు ను బజారుకీడ్చిన ఘనత జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని కే దక్కింది.వంద గొడ్లను తిన్న రాంబంధు ఒక్క గాలి వానకి నేల కూలిన సామెత అందరికీ తెలిసిందే... గడచిన కొన్ని సంవత్సరాలుగా ములుగు జిల్లా విద్యా శాఖలో ఏక చక్రాతిపత్యంగా వ్యవహరిస్తూ తెరచాటున అనేక అక్రమాలకు కేంద్ర బిందువుగా మారాడని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపించిన తన పలుకుబడితో జిల్లా మంత్రిని సైతం తప్పుదోవ పట్టించిన ఘనత ఆయనకే సొంతమని వినికిడి.డిప్యూటేషన్ల దందాలో లక్షల రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు ఉన్నా... ఈసారు ఆ అక్రమాల ఆరోపణలను కరెన్సీ కట్టలతో కప్పిపుచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

# ఇంట్లో తెలిసిన ప్రేమ వ్యవహారం..!

వివరాలు 10లో

## - రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ప్రేమికులు
















# పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు

**» నియోజక వర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కల్పిస్తాం**

**» పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు యూనిఫారంలు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మోలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మోలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31



కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మోళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ స్వరూప, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, బండారు రామూర్తి, కాలబోనా మహందర్, సంధవేనా రాజేందర్, యెడల్లు శంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్, కోలా అనిల్, గర్నేనేని సంపత్ రావు, నారాయణ, ఆంజనేయ రావు, అర్కూటీ సంతోష్, రాజేశం, వీరన్న, రాజయ్య తదితరులున్నారు.


## హత్యా నేరస్తుల అరెస్ట్ రిమాండ్

గంభీరావుపేట: ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట మెండే సతీష్ హత్యా నేరస్థుల ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ సోమవారం తెలిపారు. నేరస్తులైన నర్మల పవన్ కుమార్, భీమయ్య గారి రాజశేఖర్ మరియు మృతుడు మెండే సతీష్ లు ముగ్గురు లింగన్నపేట గ్రామానికి చెందిన వారన్నారు. వీరు ముగ్గురు కలిసి సుతారి పనికి వెళ్లేదని, ఈ క్రమం లో మృతుడు తన అవసరాలకు భీమయ్య గారి రాజశేఖర్ వద్ద డబ్బులు తీసుకుని తిరిగి ఇచ్చే విషయం లో మరియు నేరస్తులు ఇరువురు కూడా ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చేసే వారని తెలిపారు. ఆ విషయంలో ఆ ముగ్గురి మధ్యన పలుమార్లు గొడవలు జరిగినట్లు వివరించారు. శుక్రవారం రాత్రి నేరస్థుడు నర్మల పవన్ కుమార్ మరియు మృతుడు మెండే సతీష్ అను ఇరువురు దావత్ చేసుకుంటునప్పుడు మృతుడు నేరస్థుడు నర్మల పవన్ కుమార్ ను మరియు అంతని సంబంధికుల గురించి అసభ్య కరంగా మాట్లాడినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని నర్మల పవన్ కుమార్ భీమయ్య గారి రాజశేఖర్ తో ఫోన్ లో చెప్పగా సతీష్ ను మనం ఎలాగో వాడిని చంపుదాం అని అనుకున్నాం కదా ఇప్పుడు సమయం దొరికింది అని చెప్పి పవన్ కుమర్ బీర్ బాటిల్ తో సతీష్ తలపై మెడపై కొట్టి హత్య చేసినట్లు వెల్లడించారు. అత్యా నేరస్తుల ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. నేరస్థులను పట్టుకున్న స్థానిక ఎస్సై ప్రేమానందం, ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ మరియు సిబ్బంది లను ఈ సందర్భంగా సీఐ అభినందించారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



డాక్టర్ తిరుక్కోవేల జితేంద్ర ప్రసాద్ కొండగట్టు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీస్సులతో, డా. రఘు చిట్నేని, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్, గీతా సత్సంగ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచి82వ జ్ఞాన యజ్ఞము(హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం)గీతా సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షులు చీలమంతుల చత్రపతి పట్టణంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 14 రోజులపాటు హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం ప్రతిరోజు జరుగుతుందని, హనుమాన్ చాలీసా లోని ప్రతి చౌపాయిలోని శ్లోకాలపై వివరణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చత్రపతి మాట్లాడుతూ.. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మానసిక శాంతి ,అన్ని రకాల బాధలు తొలగి, ఆ హనుమంతుని దయ లభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రఘు చిట్నేని, మర్రి భాస్కర్, మహాజన్ హరీష్, గాదే రమేష్, పడిగెల వెంకటేష్, నరేందర్ రెడ్డి, వడ్డేపల్లి శివ, అల్లాడి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భోధనాభ్యసన సామాగ్రి బోధనను సులభతరం

**» ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని కోమటి కొండాపూర్ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా అభ్యసన అభి వృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారుచేసిన భోధనాభ్యసన సామాగ్రి (టీచర్ లెర్నింగ్ మెటీరియల్) వివిధ తరగతులలో ఆశించిన అభ్యసన ఫలితాల చార్థులు ప్రదర్శించి, వీటి గురించి విద్యార్థులకు వివరించారు. ఇట్టి ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు భోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల భోదన సులభతరం చెయ్యడమే కాకుండా, బోధనభ్యాసన సామాగ్రి ద్వారా భోదిస్తే విద్యార్థులు బడి పట్ల ఆకర్షితులై హాజరు శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులచే గత సంవత్సరం వారు చదివిన కథల, పాఠ్య పుస్తకాలు చదివించి బాగా చదివిన వారికి నేను బాగా చదువగలను అనే గుర్తింపు బ్యాడ్జ్ తో అభినందించారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధిక, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మదా, రాసూరి రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలితాలలో ప్రభంజనం.. ప్రతిభవంతులకు నిలయం అక్షర పాఠశాల

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర పాఠశాల ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తూ ప్రతిభవంతులకు నిలయంగా నిలుస్తుంది. అక్షర పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడటానికి జీవితంలో ఉన్నత స్థానంలో ఎదగడానికి మంచి పునాదులు నిర్మిస్తున్నదని అక్షర పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు. గత పది సంవత్సరాలుగా అక్షర పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు సాధించడం, ఇంజనీరింగ్, త్రిబుల్ ఐటీ, ఆర్మీ, వైద్యరంగం, ఎం ఎల్ హెచ్ పి, ఇతర రంగాలలో ఉద్యోగాలు సాధించడంతోపాటు ఉన్నత చదువులు చదువుతున్నారని గురుకుల నవోదయ పాఠశాలలో లెక్కకు మించి విద్యార్థిని విద్యార్థులు ఇప్పటివరకు సీట్లు పొందారని తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు మంచి నడవడిక సంస్కృతి సంప్రదాయాలు , కరాటే, యోగ నేర్పిస్తున్నామని మన పండుగల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా నిర్వహిస్తూ పిల్లలకు పండుగల విలువలను తెలియజేస్తున్నామని తెలిపారు. అక్షర పాఠశాలలో సరస్వతి మాత నిలయంగా కొలువై ఉండటంతో ప్రతిరోజు పిల్లలకు సరస్వతి ఆశీస్సులు నిత్యం తోడుగా ఉండి మంచి జ్ఞాన వంతులుగా ఎదుగుతున్నారని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తున్నారని క్రీడలలో జిల్లాస్థాయిలో తమ విద్యార్థిని విద్యార్థులు నిలిచారని తెలిపారు. తమ పాఠశాలకు పంపించే విద్యార్థిని విద్యార్థులు వారు ఏ రంగాల్లో రాణించగలరు అనేది విద్యార్థుల్లో మెలకువలను బట్టి తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులను చదువుతోపాటు, ఆటలలో, సంస్కృతి కార్యక్రమాలలో, మంచి నేర్పారులుగా తయారు చేసేటువంటి ఉన్నత విద్యావంతులైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్నారని, అర్హత కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిలయంగా అక్షర పాఠశాల నిలుస్తుందని విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా తమ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో ఏదో ఒక రంగంలో ఖచ్చితంగా ఎదగడానికి గ్యారెంటీగా తమ విద్యా సంస్థ నిలుస్తుందని కరస్పాండెంట్ తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో మండలంలో జిల్లాలో ఏ పాఠశాలలో కూడా పొందని ఫలితాలు తమ పాఠశాలలో వచ్చాయని వందకు వందశాతం ఫలితాలు సాధించామని అందులో నుండి 70 శాతం విద్యార్థిని విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం ఒక అక్షర పాఠశాల కే సాధ్యమైందని తెలియజేశారు. తల్లితండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు ప్రతి సంవత్సరం ఉచితంగా అడ్మిషన్స్ ఇస్తున్నామని, చుట్టుప్రక్కల గ్రామాలలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే తెలియజేయగలరని తమ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ఉచితంగా విద్యను అందిస్తున్నామని కరస్పండెంట్ పైడి మారుతి తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు ఉన్న వెంటనే చర్య తీసుకోవడం, తల్లిదండ్రుల ఆలోచనలు, పాటించడం తమ పాఠశాల ప్రత్యేకత అని తెలిపారు.




## ఈజీ మని కోసం గంజాయి అక్రమ రవాణా

**- 5 కిలోల గంజాయి పట్టివేత**

**- ముగ్గురి అరెస్ట్ .. కేటిఎం బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ఎల్ యండీ పోలీసులు**



తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు యువకులను ఎల్ ఎం డీ పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేశారు. తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎల్ యం డీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.... సోమవారం సాయంత్రం ముగ్గురు యువకులు వారి ద్విచక్ర వాహనం పై గంజాయిని తరలుస్తున్నారని పక్కా సమాచారం మేరకు పోలీసులు కొత్తపల్లి వద్ద తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ముగ్గురు యువకులు బైక్ పై వెళ్తుండగా వారిని తనఖి చేయగా బ్యాగుల్లో 5కిలోల గంజాయి లభించింది. వారిని విచారించగా వేములవాడ మండలం నాగయ్య పల్లికి చెందిన గుంటి నరేష్, వేములవాడ పట్టణానికి చెందిన కుతాడి భరత్ కుమార్, కోనరావుపేట మండలం మట్టిమల్ల గ్రామానికి చెందిన చెప్యాల సాత్విక్ గా గుర్తించారు. వీరు కొద్దీ రోజులుగా గంజాయి తాగుతూ బానిసయ్యారు. గంజాయి అమ్మి ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నాలుగు రోజుల క్రితం ఒడిశా నుండి గంజాయి కొనుగోలు చేసి బైక్స్ పై వస్తుండగా పట్టుకున్నట్లు సీ ఐ తెలిపారు. వారి వద్ద నుండి, 5 కిలోల గంజాయి సీజ్ చేయడంతో పాటుగా కేటిఎం బైక్, మొబైల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి రవాణా పట్ల కఠినంగా ఉంటామని సీఐ సదన్ కుమార్ తెలిపారు. ఎవరైన తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తికు 03 రోజుల జైలు శిక్ష పడిరది. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 9 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా, వారికి 14 వేల రూపాయల జరిమానా విధించారు. రెండవ సారి పట్టుబడిన ఉప్పల నరేష్, అసంపెల్లి నగేష్‌కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కాగా వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# సఖి సేవలు సద్వినియోగ పరుచుకోవాలి

నల్లబెల్లి, జూన్ 16, ప్రభాతవార్త

మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సర్వోయ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే సఖి సెంటర్ సేవలను సద్వినియోగపరుచుకోవాలని సంబంధిత కేస్ వర్కర్స్ తిరుమల స్వప్న సూచించారు. మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా వమిళా సమాఖ్య కార్యాలయంలో గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు మిగతా మహిళలకు సఖి సెంటర్ సేవలు మహిళల హక్కుల చట్టాలపైఅ వగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుమల స్వప్న మాట్లాడుతూ సఖి సెంటర్ మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖతో పాటు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ



కార్యక్రమంలో మహిళలతో పాటు పిల్లలకు అందించే సేవలు, మహిళల బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని వారు గుర్తు చేశారు. ఈ సఖి సెంటర్ల ద్వారా బాధిత మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు పోలీస్ శాఖ సహాయ సహకారాలు న్యాయ సహాయము వైద్య సహాయము తాత్కాలిక వసతి వంటి సేవలు ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో బయటకు రాలేని మహిళలు మహిళా హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే వారిని సురక్షితంగా ఉండే విధంగా చూడడం జరుగుతుందన్నారు. వృద్ధులకి సమస్యలు ఉన్నట్లయితే టోల్‌ఫ్రీ నెంబర్ 14567కి ఫోన్ కాల్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ పద్మ, వీవోఏ రవీందర్, ప్రసాద్, చైల్డ్ టీం సుష్మ, మౌనిక, గ్రామైక్య సంఘాల మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

చెన్నారావుపేట, జూన్ 16, ప్రభాతవార్త



కూతురు కన్నతండ్రికి తలకొరివి పెట్టి దహసన సంస్కాలు చేసిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ఇదే గ్రామానికి చెందిన కుసుమ నర్సుమల్లు(86) అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు నలుగురు కుమార్తెలు ఉండటంతో పెద్ద కూతురు స్వరూప హిందూ సంప్రదాయాల ప్రకారం తన తండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు.

## కళలు, సాహిత్యానికి తెలంగాణ కేంద్రబిందువు

**-కేంద్ర సాహిత్య అవార్డు గ్రహిత డా.రవీందర్**

**-ఆస్మక రాజ్యమే నా తెలంగాణ గేయ కావ్య పోస్టర్ ఆవిష్కరణ**

చెన్నారావుపేట, జూన్ 16, ప్రభాతవార్త

దేశంలో ఎక్కడ లేని విధంగా కళలు, సాహిత్యానికి తెలంగాణ ప్రాంతం కేంద్ర బిందువని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహిత డా.పసునూరి రవీందర్ అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన యువ రచయిత గాయకుడు పడిదెం రాజేందర్ రాసిన అస్మిక రాజ్యమే నా తెలంగాణ అనే గేయ కావ్య పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి యువ రచయితలు ఉండటం అభినందనీయమన్నారు. కవులు, కళాకారులను ఎల్లప్పుడు ప్రోత్సహించాలన్నారు. వారు సమాజాన్ని చైతన్య పరుస్తూ మార్గ నిర్దేషకులుగా ఉంటారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువ రచయిత రాజేందర్ ఆదర్శనీయుడన్నారు. అలాగే తెలంగాణ ప్రాంతం అనాధి కాలం నుండి కళారంగానికి పుట్టినిల్లున్నారు. రానున్న రోజుల్లో రచయిత మరిన్ని కావ్యాలు రూపొందించాడన్నారు. ఈ కార్యక్రమంలో కవి గాయకుడు డా.శరత్‌చమర్, యోచన, రామాంచ భరత్, తాళ్ల సునిల్, రేల కుమార్, జూపాక శివ, గాదెపాక బాబు, మారముల్ల ఆనందం, వేదాంత్, మౌర్య, రమేష్ తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

నల్లబెల్లి, జూన్ 16, ప్రభాతవార్త



విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యంతో ఇటీవల మండలంలోని లైన్ తండా గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురైె నీలం శ్రీనుకు ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు ఆ బాధిత కుటుంబాన్ని సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మెపా నల్లబెల్లి మండల అధ్యక్షుడు గూబ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామంలో సోమవారం మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి ఓ తాత్కాలిక విద్యుత్ ఉద్యోగి అయిన శ్రీనివాస్ విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడంతో పాటు శ్రీనివాస్‌కు మెరుగైన వైద్యాన్ని అందించి కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మెపా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెపా సభ్యులు గూబ ఎర్ర వెంకన్న, అబ్బురబోయిన ప్రభాకర్, ఎల్లస్వామి, సుధాకర్, వీరస్వామి, లక్ష్మీనారాయణ, లక్కీ సమ్మయ్య, చెక్క బిక్షపతి, గూబ సంతోష్, కొండ గురుమూర్తి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్శిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు

నర్సంపేట, జూన్ 16,ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ బిఏ, బీకాం, బిఎస్సి కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరం గాను ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు కో ఆర్డినేటర్ డాక్టర్ వి,పూర్ణచందర్ సోమవారం సమావేశంలో తెలిపారు.ఆయ కోర్సుల్లో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13 వరకు తెలిపారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చదువుకోవాలని ఆసక్తి ఉన్నవారు దూర విద్యకు మక్కువ చూపుతున్నారని పేర్కొన్నారు.అందుకు అనుగుణంగా అంబేద్కర్ యూనివర్శిటీ అన్ని రకాల కోర్సులను అతి తక్కువ ఫీజులో అందిస్తుందన్నారు.దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించడానికి యూనివర్శిటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం అన్నారు.కోఆర్డినేటర్ మాట్లాడుతూ డిగ్రీ కోర్సుల్లో చదవాలి అనుకునేవారు లర్నర్ సపోర్ట్ సెంటర్ 229 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆటనామస్ నర్సంపేట ఎంచుకోవాలన్నారు.డిగ్రీలో గ్రూప్స్ బిఏ, బికాం, ప్రవేశం పొందాలంటే విద్యార్హత,రెగ్యులర్ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరములు ఐటిఐ,పాలిటెక్నిక్‌లో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇతర వివరాలకు స్టడీ సెంటర్ సెల్ నెంబర్ 7382929577ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది కే.నరేష్, బి,శివ పాల్గొన్నారు.

# విద్యారంగంలో 'కంచ' కుటుంబం చేసిన కృషి గర్వకారణం

**-కట్టయ్య యాదిసభలో ప్రభుత్వ విప్ బీర్ల**

చెన్నారావుపేట, జూన్ 16, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉన్నత విద్యను అందించేందుకు విద్యారంగంలో కంచ కుటుంబం చేసిన కృషి ఎంతో గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ప్రముఖ రచయిత మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రొఫేసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య ఇటీవలే మృతిచెందారు. ఆయన యాదిసభ పాపయ్యపేటలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విప్‌తో పాటు టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కిగౌడ్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్ తో పాటు మరికొంత మంది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కట్టయ్య చిత్రపటానికి ప్రొఫేసర్




ఐలయ్యతో పాటు ప్రభుత్వ విప్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరువురు సోదరులు మూడ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే లక్ష్యంతో ముందుకు సాగారన్నారు. ఈ క్రమంలో మారుమూల గ్రామంలో విద్యార్థులకు సైన్స్, ఆంగ్ల పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో దశాబ్ధం క్రితమే పాఠశాలను ఏర్పాటు చేశాడన్నారు. అంతేగాక మూడనమ్మకాలపై విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. అలాగే ప్రొఫేసర్ కంచ ఐలయ్య రాసిన నేను హిందువునైతే అనే పుస్తకం దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. పేద కుటుంబం నుండి ఇలాంటి మేదావులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. మృతుడు కట్టయ్య మరణం ఎంతో లోటని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టిమనిషి కొల్లూరి సత్తయ్య, డా.ప్రసాద్‌రావు, మెద్చెల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూరి వజ్రేష్ యాదవ్, గద్వాల ఇంచార్జి తరిత తిరుపతయ్య, డిసెబ్ జోసఫ్, ఉస్మానియా యూనివర్సిటి మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫేసర్ రవీందర్‌యాదవ్, ప్రొఫేసర్ రామయ్య, సిపిఎం రాష్ట్ర నాయకులు రాములు, ఓబిసి వైస్ చైర్మన్ మేకల వీరన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష

నర్సంపేట, జూన్ 16, ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు సిఐ రఘుపతిరెడ్డి తెలిపారు. ఆదివారం నర్సంపేట పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఈసం నరేందర్ అనే గూడూరు మట్టెవాడ గ్రామానికి చెందిన వ్యక్తి పట్టుబడగా అతనిని న్యాయస్థానం ముందు హాజరుపరుచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మినారాయణ మూడు రోజు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానాను విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు మధ్యం తాగి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కాటారం వార్త

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-విలాసాగర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ గంగారం పరిధిలోగల విలాసాగర్‌లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు సోమవారం ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు అందులో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా, కలరా ఇలాంటి వ్యాధులు ప్రబలుతాయని కావున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటి చుట్టూ ఉన్న మురికిగుంటలో నీరు నిలవకుండా చూసుకోవాలని, శుక్రవారం మంగళవారము డ్రైడేలు నిర్వహించాలన్నారు. వర్షాకాలంలో త్రాగే నీటిని వేడి చేసి చల్లార్చిన పిదప త్రాగాలని, దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని, జెట్ బిల్లలు మస్కిటో కాయిల్స్ వాడాలని అవగాహన కల్పించారు. గ్రామంలో డ్రై డే నిర్వహించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఏఎన్ఎం రజిని, రజిత ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

**-మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-తాడిచర్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో బడిబాట ర్యాలీ**

*మల్హార్‌రావు, జూన్ 16, ప్రభాతవార్త*





రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి 5సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. సోమవారం మల్హార్‌రావు మండలం తాడిచర్ల-1, తాడిచర్ల-7 అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిడిపిఓ రాధిక రెడ్డి హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అత్యవసర మూలలు అమర్చడం ప్రొఫైల్ పెట్టాలని, పిల్లలకు స్నేహ పూరిత వాతవరణాన్ని కల్పించేలా సెంటర్‌ని తీర్చిదిద్దుకోవడం, కిచెన్ గార్డెన్‌ని అభివృద్ధి చేసుకొని సరైన పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని తల్లులకు వివరిస్తూ అంగన్‌వాడీ బడిబాట ర్యాలిని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రాథమిక విద్యని అందించడం జరుగుతుందని వివరించారు. పిల్లలకు అక్షరాభ్యాసం కూడా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**-భూ భారతి సదస్సులో 344దరఖాస్తుల స్వీకరణ**



*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*

కాటారం మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. సోమవారం కాటారం మండలంలోని మేడిపల్లి, ఒడిపిలవంచ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. మేడిపల్లిలో 152, ఒడిపిలవంచలో 192 మొత్తం 344దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు వస్తున్న వారి సమస్యలను తెలుసుకుంటూ సాధ్యసాధ్యాల మేరకు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. నేడు మంగళవారం నస్తూర్‌పల్లి, రఘుపల్లి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత రైతులు ఇట్టి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, భూ భారతి మండల కో6ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి అప్పగింత

*మహదేవపూర్, జూన్ 16, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలం ఏన్కపల్లి గ్రామానికి చెందిన చింత సురేందర్‌కు చెందిన రెడ్ మీ కంపెనీ 13సి మోడల్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. కాగా ఇట్టి విషయమై మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసు సిబ్బంది సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్‌ను గుర్తించి సేకరించారు. మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ సోమవారం బాధితునికి మొబైల్ ఫోన్ అప్పగించడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్ అప్పగించినందుకు ఎస్సై పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందికి చింత సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## డిఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*మహముత్తారం, జూన్ 16, ప్రభాతవార్త*



కాటారం డిఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మహముత్తారం మండల సమస్యలను డిఎస్పీ దృష్టికి తీసుకెళ్లి వివరించారు. పిసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, సరస్వతి నది పుష్కరాల ఉత్సవ కమిటీ సభ్యులు ముక్కెర రాజమల్లు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమల్ల రాజయ్య, ముక్కెర రాజు గౌడ్, దుర్గయ్య పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**-మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమ**

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*

రైతు భరోసా పథకం 2025 కోసం కొత్తగా 150పట్టాలు పొందిన రైతులు వ్యవసాయ విస్తరణాధికారి వద్ద నమోదు చేసుకోవాలని కాటారం మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమ సోమవారం తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, రైతు భరోసా ఫారం జిరాక్స్ తీసుకొని ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. కావున సంబంధిత రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకునేందుకు చివరి తేది ఈనెల 20వ తేదీ అని తెలిపారు.



## రవీందర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**-రూ.22,000-నగదును అందించిన క్లాస్‌మేట్స్**

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*



గత కొద్ది రోజుల క్రితం కాటారం మండలం చింతకాని మూలమలుపు వద్ద నివాసం ఉంటున్న నేరేళ్ల రవీందర్ అకాల మరణంతో జడ్పీహెచ్‌ఎస్ బేగంపేట క్లాస్‌మేట్స్ సోమవారం ఆర్థిక చేయూతనిచ్చారు. పెద్దపల్లి జిల్లా బేగంపేట ఎక్స్‌రోడ్‌కు చెందిన నేరేళ్ల రవీందర్ గత కొంతకాలంగా కాటారం మండలం చింతకాని మూలమలుపు వద్ద చికెన్ వ్యాపారం నిర్వహిస్తు ఉండేవాడు. కాగా ఇటీవల తను అకాల మరణం పొందడంతో అతని జడ్పీహెచ్‌ఎస్ బేగంపేటకు చెందిన క్లాస్‌మేట్స్ ఆర్థిక చేయూతగా రూ.22,000/-నగదును రవీందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బేగంపేటకు చెందిన జడ్పీహెచ్‌స్ క్లాస్‌మేట్స్ మిత్రంలదరు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ప్రాథమిక స్థాయి పాఠశాలలో చదువుతున్నటువంటి బాల బాలికలకు 18న ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో క్రీడాలు నిర్వహించబడునని మండల విద్యాధికారిణీ ఐ.శ్రీదేవి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైతే పిల్లలు(బాల బాలికలు) క్రీడాల్లో పాల్గొననున్నారో వారి యొక్క ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని హాజరు కాగలరని కోరారు. వయస్సు 01 -9-2000నుండి 31-8-2017 వరకు జన్మించి ఉండాలన్నారు. కావున అన్ని పాఠశాలలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి కోరారు.

## నేరుగా విద్యార్థి ఖాతాలోకి కాస్మోటిక్ ఛార్జీలు

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*

గిరిజన గురుకుల బాలుర కళశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవగాహన కల్పించుటలో భాగంగా మండలంలో ఉన్న గ్రామాలను సందర్శించి ఎస్‌బిఐలో ఖాతా తెరవాలని అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ తెలిపారు. అందుకుగాను 4పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోస్, ఆధార్ కార్డు, ఓటర్ ఐటడి తల్లిదండ్రులవి, రేషన్ కార్డు ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా పాఠశాలలు పున:ప్రారంభం అయ్యాయని, విద్యార్థులను సకాలంలో పాఠశాలలకు పంపాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, ఉపాధ్యాయులు రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మెరీడియన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ.ఐ.ఎస్.బి , విద్యార్థి సంఘాల నేతల డిమాండ్

*జూన్ 16, ప్రభాతవార్త, సుబేదారి :*




విద్యాశాఖ అధికారులు స్కూల్ ను సీజ్ చేసిన దానిని అనధికారికంగా సిజ్ ను తొలగించిన మెరీడియన్ యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమి కేసు నమోదు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ హకీం నవీద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఫ్ డి ఎస్, ఏఐ స్ బి కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా గడ్డం నాగార్జున, హకీం నవీద్ లు మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రజలకు మభ్యపెడుతూ నగర నడిబొడ్డున రాంనగర్ ప్రాంతంలో ప్రభుత్వ నియమ నిబంధనలు విరుద్ధంగా మెరీడియన్ స్కూల్ ను స్థాపించి లక్షల రూపాయల ఫీజులు దోచుకుంటున్నారు. మెరీడియన్ స్కూల్ కి ఎలాంటి అనుమతి లేదని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోగా ఈనెల 9వ తేదీన మెరీడియన్ స్కూల్ ని మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ నాయక్ సీజ్ చేయడం జరిగింది. విద్యాశాఖ అధికారుల కండ్లు గప్పి స్కూల్ సీజ్ ను తొలగించి అక్రమంగా స్కూలు నిర్వహిస్తూ ఉన్నటువంటి యాజమాన్యంపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే స్కూల్ సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి ఎండీ రోహిత్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బి ఎడ్ కళాశాల హనుమకొండలో ఆంగ్ల అతిది అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త హనుమకొండ*

విద్యా విభాగం జూన్ 16:స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా (బి ఎడ్ )కళాశాల హనుమకొండలో ఖాళీగా ఉన్న ఆంగ్ల అధ్యాపక పొస్టుకు అతిది అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్)గా ఆసక్తి ఉలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం డి అబుల్ హై ఒక ప్రకటనలో తెలపారు. ఆంగ్లంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎం ఏ ఇంగ్లీష్) మరియు ఎంఈడి అర్హతగల వారు గెస్ట్ లెక్చరర్ గా ఎంపిక సమయానికి 65 సం లోపు వయస్సుకల అభ్యర్థులు జూన్ 19 వరకు ఆప్లై చేసుకోవచ్చుని తెలిపారు .ఇతర వివరాలకు గత ప్రకటనను చూడాలని కోరారు.

# జూలై 9న సార్వత్రిక సమ్మె

## కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*జూన్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..సోమవారం ఏ శోభన్ కుమార్ అధ్యక్షతన సిఐటియు యూనివర్సిటీ కమిటీ సమావేశం కాకతీయ యూనివర్సిటీలో జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్,యూనివర్సిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి మాట్లాడుతూ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు యూనివర్సిటీ ద్వారానే వేతనాలు చెల్లించాలని అందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులతో నింపాలని అప్పటివరకు కనీస వేతనం 26 వేల రూపాయలు కార్మికులకు ఇవ్వాలని ఈ సందర్భంగా రమేష్, రవి డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ పాత 24 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారని వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికులు కట్టు బానిసలుగా తయారై, శ్రమ దోపిడికి గురవుతారని తక్షణమే వాటిని వెనక్కి తీసుకోవాలని జూలై 9వ తేదీన జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడుతున్నామని కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ సమావేశంలో యూనివర్సిటీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, సిఐటియు యూనియన్ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, ఆఫీస్ బేరర్స్ ఏరెల్లి శోభన్ కుమార్, ధైనంపల్లి రణధీర్, దామెర కృష్ణ, ఎం మధు, శోభ సందీప్, ప్రభాకర్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.



# హనంకొండ నగరం మధ్యలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలి

## హనంకొండ జిల్లా పిడిఎస్యు కార్యవర్గం

*జూన్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:*




సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రవాణాకు అనుకూలంగా అధిక సంఖ్యలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా హనంకొండ నడిబొడ్డున సి ఆర్ పి ఎఫ్ క్యాంపు కి కేటాయించిన స్థలంలో నిర్మించాలని కోరారు. సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ తరలించిన తర్వాత ఆ స్థలం నిరుపయోగంగా ఉందని ఆ స్థలంలో పాఠశాలను నిర్మిస్తే జిల్లాలోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని కావున అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్, మోక్షజ్ఞ, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన టీజీవో నాయకులు

*జూన్ 16, ప్రభాతవార్త, సుబేదారి :*



టి జి ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ !! మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా టీజీవో హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు కోలా రాజేష్ కుమార్, అస్నాల శ్రీనివాస్, డి సి ఓ సంజీవ రెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, టి జి ఓ జిల్లా నాయకులు మాధవరెడ్డి, శ్రీనివాస రావు, డాక్టర్ విక్రమ్, సంతోష్, వినోద్, డాక్టర్ వినయ్, మరియు వాసం శ్రీనివాస్ లు కలిశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన టీజీఓ అగ్ర నాయకులు శ్రీ ఎన్నమనేని జగన్ మోహన్ రావు, టీజీవో కార్యవర్గ సభ్యులను గౌరవ జిల్లా కలెక్టర్ కి పరిచయం చేస్తూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అన్ని శాఖలు, అన్ని క్యాడర్స్ గెజిటెడ్ అధికారుల గొడుగు సంఘం అని, ప్రభుత్వ పథకాల అమలులో ముందు వరుసలో ఉంటామని, కలెక్టర్ సూచనల మేరకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ..సానుకూలంగా స్పందించిన గౌరవ కలెక్టర్ ప్రజాపాలన లో గెజిటెడ్ అధికారులదే కీలకపాత్ర అని క్రమపద్ధతిలో పరస్పర సంభాషణలతో కలిసి జిల్లాను అగ్రపథంలో నిలపాలని కోరారు.

# నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన టీఎన్జీవో నేతలు

*ప్రభాతవార్త సుబేదారి:*



హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలునూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ షబరీష్ ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వీ, మెహబూబ్ ,అజీమ్ ,రమేష్ ,ఫాతిమా, సురేఖ,నాగరాణి గ్రేస్,చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ జ్ఞానేశ్వర్ ని విధులు నుండి తొలగించాలి

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో ధర్నా

*జూన్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



వరంగల్ మండలం ఎల్బీనగర్ ప్రాంతంలో అనుమతి లేకుండా నడుస్తున్న షహీన్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా పోరాటాలు చేస్తుంటే విద్యాశాఖ అధికారుల నిరక్ష్యంగా వ్యవహరిస్తూ అనుమతి లేని షాహిన్ హై స్కూల్ బోర్డులను తొలగిస్తామని హామీ ఇచ్చిన వరంగల్ జిల్లా డి.ఈ.ఓ జ్ఞానేశ్వర్ పరోక్షంగా షాహిన్ హైస్కూల్ యాజమాన్యానికి సహకరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గడ్డం నాగార్జున, హకీమ్ నవీద్ ఎల్. శరత్, చుక్క ప్రశాంత్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాహిన్ స్కూల్ కి అనుమతి లేదంటూ వామపక్ష విద్యార్థి సంఘాలు మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిరక్ష్యంగా వ్యవహరిస్తూ స్కూల్ యాజమాన్యం అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ స్కూలు నిర్వహిస్తున్న బోర్డ్లను తొలగించకుండా నిరక్ష్యంగా వివరిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో అనేక ఆరోపణలు ఉన్న డి. ఈ. ఓ ను తొలిగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు, లేనియెడలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, ఏ.ఐ.ఎస్.బి, ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి.

# విద్యాశాఖలో చెద పురుగు...

**ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని...**

**20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం..**

**జిల్లా విద్యా శాఖ పై మాయని మచ్చ...**

**జిల్లా విద్యాశాఖలో తీవ్ర అలజడి రేపిన ఏసీబీ దాడి...**

**అక్రమార్కుడి పాపం పండిందంటున్న ఉపాధ్యాయ సంఘాలు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** అఆ ల ఓనమాలు నేర్పించాల్సిన ఆ



శాఖ అక్రమాల బాట పట్టింది...బడిలో భావి భారత పౌరుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఆ శాఖ కమిషన్ల ఖార్ఖానాగా మారింది..ఇటీవల పదవ తరగతి ఫలితాల ఉత్తీర్ణతలో ఈ సారు సేవలు ఆహా ఓహో అంటూ..ఈ ఉత్తముడికి జిల్లా స్థాయి అధికార యంత్రాంగం బ్రహ్మ రథం పట్టిన సంగతి మరువక ముందే ఏసీబీ అధికారుల వలలో చిక్కి ఆ శాఖ పరువు ను బజారుకీడ్చిన ఘనత జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని కే దక్కింది.వంద గొడ్లను తిన్న రాంబంధు ఒక్క గాలి వానకి నేల కూలిన సామెత అందరికీ తెలిసిందే...గడచిన కొన్ని సంవత్సరాలుగా ములుగు జిల్లా విద్యా శాఖలో ఏక చక్రాతిపత్యంగా వ్యవహరిస్తూ తెరచాటున అనేక అక్రమాలకు కేంద్ర బిందువుగా మారాడని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపించిన తన పలుకుబడితో జిల్లా మంత్రిని సైతం తప్పుదోవ పట్టించిన ఘనత ఆయనకే సొంతమని వినికిడి. డిప్యూ టేషన్ల దందాలో లక్షల రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు ఉన్నా... ఈసారు ఆ అక్రమాల ఆరోపణలను కరెన్సీ కట్టలతో కప్పిపుచ్చారనే ఆరోపణలు ఉన్నాయి



ఓ ఉపాధ్యాయుడి లీవ్ సెటిల్మెంట్ లో లంచం డిమాండ్ చేసిన డిఇఒ పాణిని ఏసీబీ వలకు చిక్కారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఏకంగా ఇరవై వేలు లంచం తీసు కుంటూ పట్టు బడడంతో విద్యాశాఖ పరువును బజారున పడేశారు.ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో 317 జీవో తర్వాత మ్యూచువల్ ట్రాన్స్ఫర్ లో బదిలీపై వచ్చిన హర్ష్య అనే ఉపాధ్యాయుడు తాను పనిచేసే పాఠశాలకు మూడు నెలలుగా సక్రమంగా హాజరు కాకపోవడంతో అప్పటి ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారి రాజేష్ అతడిని ములుగు జిల్లా విద్యాశాఖాధికారికి సరెండర్ చేశారు. ఆ తరువాత సదరు ఉపాధ్యాయుడు ఎంఈఓ కు తనకు ప్రమాదం జరిగినందున పాఠశాల విధులకు హాజరు కాలేకపోయానని విన్నవించగా, ఎంఈఓ తన పరిధిలో లేదని డిఈఓ కి సరెండర్ చేయడం జరిగిందని... ఏదన్నా ఉంటే డిఈఓ తో మాట్లాడుకోవాల్సిందిగా సూచించారు.దీనితో ఆ ఉపాధ్యాయుడు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిని పాణిని కలిసి లీవ్ సెటిల్మెంట్ చేయాలని, అలాగే పోస్టింగ్ కూడా ఇవ్వాలని కోరారు. దీనితో జిల్లా విద్యాశాఖ అధికారి లీవ్ సెటిల్మెంట్ లో ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసింది. ఒకానొక దశలో సెక్షన్ లో ఉన్న రికార్డ్ అసిస్టెంట్ ను కలిసి ఆయన చెప్పిన విధంగా వ్యవహరించమని సూచించినట్లు సమాచారం.ఈ క్రమంలో 20వేలు లంచం ఇస్తే అంత చూసుకుంటామని చెప్పినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో విసిగి వేసారిన ఉపాధ్యాయుడు హర్షియా ఏసీబీని ఆశ్రయించి విషయాన్ని వివరించారు. ఈ క్రమంలో రూపాయలు 20,000 డీఈఓ కార్యాలయంలో అందజేస్తుండగా ఏసీబీ డి.ఎస్.పి సాంబయ్య ఆధ్వర్యంలో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.ఈ క్రమంలో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణినితో పాటు జూనియర్ అసిస్టెంట్ దిలీప్ ను ఏసీబీ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

# ములుగు వార్త

## లాంఛనంగా రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం.

**రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సోమవారం హైదరాబాద్ లో రైతు నేస్తం కార్యక్రమంలోభాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లాలోని మల్లంపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 50, సంవత్సరాలుగా కాస్తులో ఉన్న రైతులు

**రాయినిగూడెం రైతులకు పట్టాలు పంపిణీ చేయాలి,సిపిఐ.**

*ములుగు, జూన్ 16, ప్రభాతవార్త :*



రాయినిగూడెం రైతులు గ్రీవెన్స్ లో అడీషనల్ కలెక్టర్ రెవెన్యూ, మహేందర్ జీ కి వినతిపత్రం అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ గత 50, సంవత్సరాలుగా కాస్తులో ఉంటున్న రాయినిగూడెం రైతులకు వెంటనే పట్టాలు అందించాలని కోరారు. గతం లో అందులో అయిదుగురు రైతులకు పట్టాలు అందించారు. పాత పట్టా పుస్తకాలు కూడా ఉన్నాయి. కానీ అదే రైతులకు ధరణి లో మాత్రం మళ్లీ పాసుపుస్తకాలు రాలేదు. అన్నారు నేటికీ సాగులో మాత్రం ఇదే 31, మంది రైతులు ఉంటున్నారు అన్నారు. కనుక అట్టి రైతులకు పట్టాలు అందించాలని కోరారు.

# వ్యాయామం శక్తిని పెంచుతుంది

**మంత్రి సీతక్క.**

**వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం.**

**ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది.**

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,** సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంటలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో,బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు..మంత్రి సీతక్క. జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం



జరిగినదని అన్నారు.ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని,రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తతో డయేరియా నివారణ

**మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో "స్టాప్ డయేరియా క్యాంపయన్!!2025"మీద తెలంగాణ రాష్ట్రం కుటుంబ సంక్షేమ, ఎన్హెచ్ఎం డైరెక్టర్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది.ఈ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్ జి మాట్లాడుతూ, డయేరియాతో ఏ ఒక్క పిల్లవాడు మరణించకూడదని, వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామాలలో సరఫరా చేస్తే డయేరియా నివారించవచ్చని, డయేరియా కంట్రోల్ ముందస్తు చర్యలపై,గ్రామాలలో అవగాహన కల్పించాలని వైద్య శాఖను కోరుతూ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ శాఖ విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్,మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేసే ములుగు జిల్లాలో డయేరియాతో మరణాలు సంభవించకుండా అరికట్టాలని సూచించారు.వైద్య ఆరోగ్యశాఖ 05 సంవత్సరాలున్న ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్ లను అందుబాటులో ఉంచాలని, పాఠశాల విద్యార్థులకు చేతులు శుభ్రపరుచుకునే అంశంపై అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతకూ అలవాటు పడే విధంగా విద్యార్థులను తయారు



చేయాలని విద్యాశాఖకు సూచించారు. అంగన్వాడి సెంటర్లలో వి హెచ్ యన్ డి కి, వచ్చే గర్భిణీ స్త్రీలకు పాలిచ్చు తల్లులకు డయేరియా నియంత్రణకు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, వేడి చల్లార్చిన నీటిని పిల్లలకు తాగించాలని ,వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని మొదలగు విషయాలపై అవగాహనను పెంపొందిస్తే, స్టాప్ డయేరియా క్యాంపెయిన్!! 2025 ను విజయవంతము చేయవచ్చునని జిల్లా శిశు ఆరోగ్యము,వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.రణధీర్ వివరించారు.వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన కావించి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.పాఠశాలల్లో, అంగన్వాడి సెంటర్లలో ఆశ్రమ స్కూళ్లలో, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలలో, ఉచిత వైద్య క్యాంపులను నిర్వహిస్తూ,ఆరోగ్య సూత్రాలపై అవగాహనను పెంపొందిస్తున్నామని,అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పాఠశాలల్లో ఓఆర్ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు,జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులపై దాడి

కారం చల్లి కర్రలతో దాడి.

రిజర్వ్ ఫారెస్ట్ లో గుడిసెలను ఖాళీ చేపించే క్రమంలో ఘర్షణ.



**ఏటూరునాగారం రూరల్,జూన్ 16, ప్రభాతవార్త :** ఏటురునాగారం ఏజెన్సీ ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్ లోని అటవీ ప్రాంతంలో వేసిన గుడిసెలు తొలగించేందుకు వెళ్లిన అటవీ శాఖ అధికారులపై గిరిజనులు తిరగబడ్డ ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గత సంవత్సర కాలంగా నార్త్ రేంజ్ అటవీ శాఖ పరిధి లోని రొయ్యూర్ బీట్, రోయ్యూర్ సెక్షన్ లోని రిజర్వ్ ఫారెస్ట్ లోని అటవీ ప్రాంతంలో గిరిజనులు అక్రమంగా గుడిసెలు



వేసుకుని ఉంటున్నారు. అయితే పలు మార్లు అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు చేసి గుడిసెలను తొలగించిన తిరిగి గుడిసెలు నిర్మిస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే గుడిసెలను తొలగించే ప్రయత్నంలో అటవీ శాఖ అధి కారులపై గిరిజనులు కారం పొడి చల్లుతూ కర్రలతో దాడులకు దిగారు. ప్రాణ భయంతో అటవీ శాఖ అధికారులు పరుగులు తీశారు. జేసీబీ డ్రైవర్ పై కత్తితోదాడి చేయగా ఆయనకు గాయాలు అయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపులోకి తీసుకోచ్చారు. ఘటనపై నార్త్ రేంజ్ డిప్యూటి రేంజ్ అధికారి అప్సర్ ఉన్నిసా ను వివరణ కోరగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలు తొలగించే ప్రయత్నం చేశాం. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు మాపై కర్రలు, కారం పోడితో దాడికి దిగారు. జేసీబీ డ్రైవర్ రమేష్ కు గాయాల య్యాయి. పోలీసుల సాయంతో అక్కడి నుండి ప్రాణాలతో బయటపడ్డాం అని తెలిపారు.

# ఏటూరునాగారం వార్త

## బీజేపీ ఓబీసీ ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామాలో రచ్చబండ ప్రోగ్రాం

*గోవిందరావుపేట ప్రభాతవార్త 11*



సంవత్సరాల మోదీ పరిపాలన పూర్తయిన సందర్భంగా సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో రచ్చబండ ప్రోగ్రాం నిర్వహించారు.ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు డి.వెంకజ్నిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం జిల్లా ఇంచార్జ్ ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ లు హాజరై ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు ఇచ్చే యురియా డి.ఏ. పి. 2020 వ్యవసాయ సబ్సిడీ పథకాల గురించి వివరించారు. పీఎం కిసాన్ యోజన, పిఎం కి సాన్ క్రెడిట్ కార్డ్స్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఫసల్ బీమా యోజన, గ్యాస్ లేని వారికి గ్యాస్ పంపిణీ, ఆత్మ నిర్భార్ భారత్ ఇంటింటికీ టాయిలెట్స్ కట్టించడం, బీద వారికందరికీ ఉచిత రేషన్ బియ్యం నాలుగు సంవత్సరాలు ఇచ్చే విధంగా, గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్రం నుండి డైరెక్ట్ గా పంపిణీ చేసిందని, వైకుంతధామాలు,రైతు వేదికలు, వీధి దీపాలు విద్యుత్ బిల్లు,మోడీ చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు గురించి మండల వ్యాప్తంగా ప్రజల వద్దకు చేరేలా వివరించాలని మండల నాయకులు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలను కోరారు, అదేవిధంగా భారతదేశం ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని ఈ మధ్యకాలంలో పుల్వామా ఉగ్రదాడి ని విజయవంతంగా ఆపరేషన్స్ సింధూర్ ద్వారా భారత శక్తిని తెలియజేసిందన్నారు. గ్రామపంచాయతీ సిసి రోడ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఆయుష్మాన్ భారత్, నేషనల్ హైవేస్ అభివృద్ధి, రైల్వే స్టేషన్ల అభివృద్ధి ,విమాన ఆశ్రయాలు రెట్టింపు చేయడం, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది .ఈ ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప ,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ,జినుకల కృష్ణకర్ ,మార్క సతీష్కర్ర సాంబశివారెడ్డి లక్ష్మీపురం బూత్ అధ్యక్షులు నరేష్ ,పసుల బాబురావు , బైరి అశోక్,యార్లగడ్డ నాగేశ్వరరావు వంగాల సోమిరెడ్డి పాండు .జాడి గణేష్ మాంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా.

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, గత ఏప్రిల్ మే నెలలో కురిసిన భారీ వర్షాలకు వడగండ్ల వానకు మండలంలోని పొలాలన్నీ 50 నుండి 60 శాతం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించి వ్యవసాయ శాఖ సర్వేలు చేసి నివేదికలు ప్రభుత్వానికి పంపినారు. ప్రభుత్వం ములుగు జిల్లాకు 2993 ఎకరాల గాను, 5.72 లక్షలు మంజూరు చేసిన రైతుల అకౌంట్లో జమగా కా లేదు .ఖరీఫ్ సీజన్లో పెట్టుబల సీజను ఆరంభమైంది. రైతులకు వెంటనే నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యాసింగిలో సన్నధాన్యానికి రైతులకు ఇప్పటివరకు, ఎవరికీ బోనస్ పడలేదు వెంటనే బోనసులు రైతుల అకౌంట్లో జమ చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు భరోసా రాష్ట్రంలో కాస్తు చేస్తున్న భూములన్నిటికీ




రైతు భరోసా ఇస్తానని, గతంలో ప్రభుత్వం మూడు ఎకరాల లోపు రైతులకే రైతు భరోసా ఇచ్చింది. కనీసం 10 ఎకరాలు రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, ఈ ఖరీఫ్ లో నకిలీ విత్తనాలను ఎరువు పురుగు మందులను అరికట్ట లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు రామస్వామి, తీగల ఆదిరెడ్డి, తోపాటు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, గుండు లెనిన్, మోపిదేవి సమ్మయ్య, బిక్షం, కుంట పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో,పాటు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహ శీ ల్దార్ రాహుల్ చంద్ర వర్మ రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బంది రైతుల నుండి పలు వినుతులను స్వీకరించారు ఈ సందర్భంగా డిటి రాహుల్ చంద్ర వర్మ మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఏటూర్ నాగారం నుండి 58 దరఖాస్తులను, మరియు భూటారం గ్రామం నుండి 16 దరఖాస్తులను స్వీకరించడమైనదని ఆయన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో విస్తీర్ణం హెచ్చుతగ్గులు, సాదా బైనామా ,పట్టా పాస్ బుక్కులు తదితర భూ సమస్యలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ చేపట్టి రైతు భూసమస్యలు పరిష్కారం సులువవుతుంద న్నారు .ఈ కార్యక్రమంలో గిర్దవార్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ శంకర్, నరసింహారావు, క్రి ష్ణ, ధనలక్షి ్మ, లావణ్య తదితర రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల

ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ములుగు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు.మండల కేంద్రంలోని పసర గ్రామంలో సోమవారం మండల అధ్యక్షులు మార్క సతీష్ ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ, గోవిందరావుపేట మండలలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు ,ముడుపులు ఒప్పజెప్పిన వారికి ఇస్తున్నారని,మరియు ముఖ్య నాయకులు ఇండ్లు పంచుకొని ముడుపులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు .పసర గ్రామంలో 53 ఇండ్లు మంజూరు అయ్యాయని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి ఇంటికి సగం రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తామే పూర్తిగా ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,, (మండల ఇంచార్జ్) జినుకల కృష్ణాకర్, జాడి వెంకట్,ఓబిసి మోర్చా అధ్యక్షులు డి వెంకన్న,ఓ బి సి ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, , కర్ర సాంబశివరెడ్డి, బైరి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## డాగ్ స్క్వాడ్ తో విస్తృతంగా తనిఖీలు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ వద్ద సోమవారం స్థానిక ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల్లో మత్తు పదార్థాల సరఫరాను నిర్మూలించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తో పోలీసులు విస్తృతంగా తనిఖీ నిర్వ హించారు. అనంతరం మండల కేంద్రంలో అన్ని కిరాణ షాపులు, హోటల్ లు పరిసరాల్లో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్స్ ను తెప్పించామని, మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డాగ్స్ కు మత్తు పదార్థాల వాసన పసిగట్టి వాటిని సులభంగా గుర్తించే గుణం ఉంటుందని, ఈ కారణంగానే తనిఖీల్లో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారితో పాటు, వినియోగించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.



# బజారున పడనున్న ప్రవేట్ సెక్యూరిటీ

**10 ఏళ్లుగా విధులు నిర్వహించినా తొలగిస్తారా..?**

**ఆందోళన బాట పట్టిన సెక్యూరిటీ గార్డులు**

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

గత 10 ఏళ్ల నుండి సింగరేణి ఆస్తుల పరిరక్షణలో కీలకపాత్ర పోషించిన ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కాంట్రాక్టులు మారిన ప్రతిసారి ఏదో రకంగా వేదింపులకు, మానసిక క్షోభకు గురవుతున్న ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల పరిస్థితి దయనీయంగా మారనుంది. ఈ సారి ఏకంగా ఉద్యోగాల నుండి తొలగిస్తామనే మాట విన్న 47 మంది ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు నేడు వీధిన పడే పరిస్థితి నెలకొంది. తమకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలంటూ ఆందోళన బాట పట్టారు. భూపాలపల్లి ఏరియాలో ఏ1 రాయల్ ప్రవేట్ సెక్యూరిటీ సంస్థలో గత కొన్ని సంవత్సరాల నుండి 47 మంది నిరుద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఎండకు ఎండి, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ మూడు షిఫ్టులలో పని చేసిన ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు ఈనెల 30తో కాంట్రాక్ట్ గడువు ముగియనుండటంతో రోడ్డున పడే సమయం ఆసన్నమైంది. ఇప్పటి వరకు 47 మందికి ఉపాధి కల్పించిన ఏ1 రాయల్ సెక్యూరిటీ సంస్థకు ఈ సారి టెండర్ రాకపోవటం, ఈనెల 30 వరకు మాత్రమే కాలపరిమితి ఉండటం వలన జీవనోపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఏ కాంట్రాక్ట్ వర్కర్ అయిన మరో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వద్ద విధులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. కాని ఈ సారి మాత్రం నూతనంగా టెండర్ దక్కించుకున్న సెక్యూరిటీ కాంట్రాక్టర్ పాత వారిని కాదని కొత్త వారిని నియమించుటకు సిద్ధం అవుతుండటంతో భూపాలపల్లి ఏరియాలో సమస్య ఉత్పన్నం అయింది. ప్రస్తుతం పనిచేస్తున్న వారిని నియమించుకోవటం వలన ఏ మాత్రం లాభసాటి కాదని గుర్తించిన సెక్యూరిటీ కాంట్రాక్టర్ ఏకంగా కొత్త వారికి అవకాశం కల్పించటం కోసం సిద్ధం అయ్యారు. దీంతో ఆర్థికంగా లాభం పొందే అవకాశం ఉండటంతో నూతనంగా కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ కొత్త వారిని తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. కొత్త వారిని తీసుకోవటం ద్వారా సుమారు 1.50 కోట్లు వసూలు చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఏ1 రాయల్ సెక్యూరిటీ సంస్థలో పనిచేస్తున్న ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు దిక్కు తోచని పరిస్థితిలో సోమవారం భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్త అవార్డు అయిన కాంట్రాక్టర్ వద్ద తమకు అవకాశం కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల పాలిట పెన్నిది రేవంత్‌రెడ్డి

*మరిపెడ,జూన్16,ప్రభాతవార్త:*



పేదల పాలిటి పెన్నిదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తూ అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం 10వ వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లులేని పేదలకు గత ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల కింద రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తున్నారని అన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు కిలలో చొప్పున సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, ఎం.డి అప్సర్, రవికాంత్, లక్ష్మీపతి, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, ఉపేందర్, అమ్ము, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నాసిరకం మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

### -జిల్లా ఔషద నియంత్రణ అధికారిని ఉమారాణి

*మరిపెడ,జూన్16,ప్రభాతవార్త:*



మెడికల్ షాప్ యజమానులు నాసిరకం మందులను రోగులకు విక్రయిస్తే సహించేది లేదని మహబూబాబాద్ జిల్లా ఔషద నియంత్రణ అధికారిణి ఉమారాణి అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పలు మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన మెడిసిన్‌ను మాత్రమే రోగులకు అందజేయాలన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వొద్దన్నారు. మెడికల్ దుకాణాల్లో జనరిక్ మందులు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన మందులను విక్రయించొద్దని, రోగులకు అధిక ధరలకు మందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం

*బయ్యారం,జూన్16,ప్రభాతవార్త:*



రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ప్రారంభించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. సోమవారం బయ్యారం మండలం కొత్తపేట రైతువేదికలో తహశీల్దారు సి.హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ జరుగగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సాయి సందీప్, ఏఈఓ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, రాంబాబు, రామ్మూర్తి, సాయికృష్ణ, రామయ్య, వల్ల సురేష్, శ్రీను, వెంకట్రామయ్య, పుల్లయ్య, తావు, శంకరయ్య, లక్ష్మయ్య, సుక్కన్న, సతీష్, నాగమణి, బుజ్జమ్మ, సుశీల, చిన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తనమూనాలు సేకరించాలి

*మహబూబాబాద్ టౌన్,జూన్16,ప్రభాతవార్త:*



యుపిఎస్‌సి సెంటర్లలో రక్తనమూనాలను సేకరించి టిహబ్‌కు పంపించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీలోని గుమ్ముడూరు యుపిఎస్‌సిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తపూత పరీక్షల్లో మలేరియా అని తేలితే వైద్యం అందించాలన్నారు. రోజు వచ్చే పేషంట్లను పరిక్షించి ఆర్డిటి కిట్స్ ద్వారా, స్లైడ్స్ ద్వారా పరీక్షలు చేయాలని తెలిపారు. రిజిస్టర్‌లలో పేషంట్ల యొక్క పూర్తి అడ్రస్‌తో నమోదు చేయాలన్నారు. ఈ సీజన్‌లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియాను అరికట్టాలని, ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవాలని, టిమోపాస్ స్ప్రే చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.మౌనిక, హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో చిత్తరంజన్‌దాస్ శతవర్ధంతి

*మహబూబాబాద్ టౌన్,జూన్16,ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోధులు, దేశబంధు చిత్తరంజన్‌దాస్ శతవర్ధంతిని సోమవారం పట్టణంలో నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు బెంగాల్ లో మొట్టమొదటిసారిగా విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ ఖాదీలను కట్టించి ప్రజలను ఉత్తేజితులను చేసుటకై ఫార్వార్డ్ పత్రికను స్థాపించి విలేఖరుగా, న్యాయవాదిగా, సంఘసంస్కర్తగా, కలకత్త మొదటి మేయర్‌గా, రాజకీయ వేత్తగా స్వరాజ్ పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అటువంటి వ్యక్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామ శ్రీనివాస్, శ్రీరంగం శోభన్‌బాబు, కృష్ణ, మాస్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్16,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సూర్నపు సోమయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని మల్లు స్వరాజ్యం కాలనీలో బానోతు సీతారాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైయ్యారన్నారు. పట్టణంలోని 36వార్డుల్లో ఉన్న ఇండ్లులేని నిరుపేదలు ఇళ్ల కోసం 6వేల మంది దరఖాస్తులు చేసుకున్నారని సెలక్షన్ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారని దీంతో నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. 2014నుండి ఇప్పటి వరకు ఇళ్లు కట్టుకొని నివసిస్తున్న వారికి ఇప్పటి వరకు ఇంటి నెంబర్ ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఇప్పటి వరకు నూతన పెన్షన్‌లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి, పార్టీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అత్యధిక ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

*గార్ల, జూన్16 ప్రభాతవార్త:*




ఇంటర్‌మీడియేట్ బోర్డు సోమవారం ప్రకటించిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో గార్ల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణతను సాధించినారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఐవి రాజకుమారి తెలిపారు. అడ్వాన్స్ సప్లిమెంటరి పరీక్షలలో ప్రథమ సంవత్సరంలో 65మంది పరీక్షకు హాజరుకాగా 65మంది ఉత్తీర్ణత సాధించినట్లు, ద్వితీయ సంవత్సరంలో 50మందికి గాను 47మంది ఉత్తీర్ణత సాధించారని పెర్కొన్నారు. ఎంపిసీ విభాగంలో రుషింద్రా 457, ఉషారాణి 452, చిన్నారి 443మార్కులు సాధించారని, బైపిసి విభాగంలో వెన్నెల425, హేమచంద్రిక416, ప్రియదర్శిని419 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో టి.శ్రీజ 956 మార్కులు సాధించినట్లు ఆమే పెర్కొన్నారు. అనుభవం, అర్హత కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రభుత్వ కళాశాలలో 10వ తరగతి పూర్తిచేసిన మీపిల్లలను చేర్పించి ప్రభుత్వ కళాశాల బలోపేతానికి కృషి చేయాలని ఆమన కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల తోనే పేదలకు సొంతింటి కల సహకారం



**పేదల సంక్షేమ అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది.**
**స్లమ్ ఏరియా లో నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తా.**
**ఇందిరమ్మ ఇండ్లు రానివారు నిరుత్సాహ పడొద్దు.**
**డబుల్ బెడ్ రూమ్ లు అందించుటలో విఫలమైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం.**
**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ**

*వరంగల్ బ్యూరో జూన్ 16 ప్రభాతవార్త*

కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కలల సహకారం అవుతుందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు ఈరోజు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరారు. లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షా అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి కార్పొరేటర్లు వస్కుల బాబు సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ ముష్కమల్ల అరుణ చింతాకుల అనిల్ కుమార్ భోగి సువర్ణ పోశాల పద్మ కావేటి కవిత బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ గుండు చందన పూర్ణ చందర్ ఓని స్వర్ణ లత ఫుర్కాన్ బాల్నే సురేష్ బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామీ రెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పయ్‌ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతులు పెండింగ్ లో ఉండకుండా యేవారానికి ఆవారం అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి లో స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా........ 1. ఇంజనీరింగ్....262. హెల్త్ !! సానిటేషన్.....093. ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)... 094. టౌన్ ప్లానింగ్...585. మంచినీటి సరఫరా.......056. హార్టికల్చర్.....027. ఎలక్ట్రికల్. .....02 మొత్తం 111

ఈ కార్యక్రమంలో ఆదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సెక్రటరీ అలీ వేలు ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రచిందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ ను కలిసిన రైతు నాయకుడు కిషన్ రావు

*నడికూడ, జూన్ 16, ప్రభాతవార్త :*



హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ ను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లాఅధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాధవరావు లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 19నస్పోర్ట్స్ స్కూల్ కి ఎంపిక

*భీమదేవరపల్లి జూన్ 16 ప్రభాతవార్త:*



భీమదేవరపల్లి మండల కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థు మండల స్థాయిలఎంపిక మండల విద్యాధికారి మారేపల్లి సునీత రాణి తెలిపారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో సునితారాణి మాట్లాడుతూ బిందెర్పల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 19న ఎంపిక జరుగుతుందని ప్రవేశం పొందే విద్యార్థుల యొక్క స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి ఆన్లైన్లో అప్లై చేసిన పత్రమును, మూడో తరగతి ప్రగతి పత్రం, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, వెంట తీసుకొని గురువారం రోజున ఉదయం 9 గంటల వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో హాజరుకావాలని కోరడమైనది.

## దుకాణదారులు చెత్త ను ట్రాక్టర్ లకే అందించాలి

**వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**28 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి శానిటేషన్ పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

దుకాణదారులు చెత్త ను ట్రాక్టర్ లకే అందించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం నగర పరిధి లోని 28 వ డివిజన్ వరంగల్ బట్టల బజార్ ప్రాంతం లోగల వెంకటేశ్వర ఆలయం సమీపం లో మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కమర్షియల్ దుకాణదారులు చెత్తను బల్దియా నిర్వహించే చెత్త ట్రాక్టర్ లకే అందించాలని చెత్త ను ఇవ్వని షాపు ల సమాచారం సేకరించాలని చెత్త ను బహిరంగం గా ఆరుబయట , డ్రైన్ లలో వేసే వారికి పెనాల్టీ లు విధించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక చైతన్యం లయన్స్ లక్ష్యం కావాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూన్ 16 (ప్రభాతవార్త) :*







సామాజిక రుగ్మతల నివారణకు అవగాహన అనివార్యం అని జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్ఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో జరిగిన లయన్స్‌క్లబ్ జనగామ స్వర్ణోత్సవ వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్బు అధ్యక్షుడు లయన్ వై.సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు లయన్స్ క్లబ్బులు ఆరోగ్య విషయంలో విద్యారంగ విషయంలో చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఆ కార్యక్రమాలు ప్రస్తుతం ప్రభుత్వం కూడాఎక్కువ స్థాయిలో చేస్తున్నదని అంటూ లైన్స్ క్లబ్బులు ప్రస్తుతం సమాజానికి ఇబ్బందిగా ఉన్న సామాజిక రుగ్మతల అవగాహన పట్ల ప్రజలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. గ్లోబల్ వార్మింగ్ పర్యావరణ పరిరక్షణ ప్రత్యేకంచి ప్లాస్టిక్ నిషేధం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అనివార్యం కనుక లయన్స్‌క్లబ్ లు రానున్న రోజులలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ అధికారులుగా తమ వంతు సహకారం ప్రోత్సాహం తప్పనిసరిగా లయన్స్ క్లబ్‌లకు ఉంటుందని తెలియజేశారు. జనగామ పట్టణంలో సుందరీకరణ కార్యక్రమం కింద బతుకమ్మ కుంట ప్రాంతంలో అందరికీ ఉపయుక్తంగా ఉండే పార్కు ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తానుపాఠశాల విద్యార్థిగా ఉన్న సమయంలో అహ్మదాబాద్‌లో లయన్స్ క్లబ్ కార్యక్రమాల గురించి తెలుసుకున్నా కానీ పాల్గొనలేకపోయానని ప్రస్తుతం ఒక అధికారిగా పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. 50సంవత్సరాలుగా జనగామ ప్రాంతంలో సేవలందించిన లయన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేకించి వ్యవస్థాపక సభ్యులకు అభినందనలు తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ గ్యాట్ ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి ఇటీవల దివంగతులైన కాసం అంజయ్య సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్ జనగామ క్లబ్ ఆదర్శ క్లబ్‌గా వెలుగొందగలదని అభిలాషించారు. జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి త్యాగానికి ప్రతీక అయిన రక్త దాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. జనగామ క్లబ్ సభ్యులను అభినందిస్తూ మల్టిపుల్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, మల్టిపుల్ విస్తరణ చైర్మన్ లయన్ ఎస్.ఎం.రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా.కే.రాజేందర్ రెడ్డి, డా.డి. లవకుమార్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, టి.లక్ష్మీ నరసింహారావు, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశురాములు శుభాశీసులందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్, క్యాబినెట్ కోశాధికారి (డి) చల్లా రఘునాథ్ రెడ్డి, గ్యాట్ జిల్లా లీడర్స్ డా. వి.శారద, ఆర్.రమణారెడ్డి, టి.వెంకటరెడ్డి, డా. జి. ప్రమోద్ కుమార్ గుప్త, క్రిష్ణ జీవన్ బజాజ్, కె. సుభాష్, జిల్లా చీఫ్ సెక్రటరీ సర్వీసెస్ మార్గం ప్రభాకర్, రేగూరి వెంకన్న, కె.రాంగోపాల్ రెడ్డి, రీజియన్ చైర్మన్‌లు చందుపట్లరెడ్డి, జోన్ చైర్మన్ లు శ్రీభాష్యం రఘు, కె.ఉపేందర్, ఫజ్జూరి జయహరీ , గోపయ్య, కె. ఉప్పలయ్య, అల్లాడి ఈశ్వర్ రావు, టి.వెంకట నారాయణ, బిక్షపతి, చందా హన్మంతరావు, డా. కల్వల్ మాచర్ల బిక్షపతి, టి.కృష్ణారెడ్డి, బుస్సా సిద్దేశ్వర, జి చంద్రశేఖర్ రావు, జి.రామచంద్రం, మర్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో తెలిసిన ప్రేమ వ్యవహారం..!

**- రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ప్రేమికులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇంట్లో తమ ప్రేమ వివాహం తెలియడంతో వారి ప్రేమ వివాహం నిరాకరిస్తారనే అనుమానంతో ఓ ప్రేమజంట భువనగిరి పట్టణ శివారులోని రైలుకిందపడి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. కాగా, మృతులు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నెమలికొండకు చెందిన మచ్చ శృతి(23), కె.వినయ్‌కుమార్(25)గా గుర్తించారు. సంఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ జిల్లా స్టేషన్‌ఘన్పూర్ మండలం నెమలికొండకు చెందిన మచ్చ శృతి, కె. వినయ్ కుమార్ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారని, ఒకరినొకరు ఇష్టపడ టంతో కలిసి పెళ్లి చేసుకోవాల నుకున్నారని, ఈ మధ్యే వారి ప్రేమవిషయం పెద్దలకు తెలిసిందని, ఐతే తమ ప్రేమను కాదం టారని, తమ వివాహానికి పెద్దలు అంగీకరించరనే అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి ఇంటినుంచి బయలు దేరి బయటకు వచ్చారని తెలిపారు. తమ ప్రేమను కాదంటే విడిపోయి బతకలేమని నిర్ణయించుకున్న వారిద్దరూ భువనగిరి శివారులో రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఉదయం వారి శవాలను గమనించిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# పేద ప్రజల అభివృద్ధే బీజేపీ కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

*తరిగొప్పుల, జూన్ 16 (ప్రభాతవార్త) :*



భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మోడీ 11 సంవత్సరాల పాలన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి శోభన బోయిన శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధియే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంఅని తెలుపుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ అమృతకాలం సేవ, సుపరిపాలన పేదల సంక్షేమానికై కొత్త ప్రయాణానికి నాంది పలికిందన్నారు. ప్రజాసంక్షేమం, ప్రజల జీవన సౌలభ్యంతో పాటు, ప్రపంచంలో దేశప్రతిష్టను ఇనుమడింప చేయాలన్న భావన కేంద్ర ప్రభుత్వానిదని, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి కేంద్ర బిందువుగా బిజెపి ఉంటుందన్నారు. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడం మనం గర్వించదగ్గ విషయం అన్నారు. బూత్ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అనేక సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కర్రే యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శులు వట్నోజు రాంబ్రహ్మాచారి, కొనేరాజు, చిలువేరు వెంకటేష్ గౌడ్, అల్వాల నాయక్, భాషావేన సుధాకర్, రాజశేఖర్, రాజు గౌడ్, మహేష్ యాదవ్, మూడవత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్ బహుకరణ

*బచ్చన్నపేట, జూన్ 16 (ప్రభాతవార్త) :*



మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు లింగాల లక్ష్మీనారాయణరెడ్డి సహకారంతో లాప్‌టాప్, డాక్టర్ శ్రావణి ఏఐజి హాస్పిటల్ సహకారంతో రాగిజావ తాగడానికి గ్లాసులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు దేశానికి పట్టుకొమ్మలు, ప్రభుత్వ పాఠశాలను కాపాడడానికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. దాతల సహకారం వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ రావు, రొండ్ల దినేష్ రెడ్డి, ఉపాధ్యాయబృందం అమీర్, గొట్టె కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత, మమత, పద్మ పాల్గొన్నారు.

## జనగామ వార్త



### బడిబాట ప్రేరణ వీడియోసాంగ్ ఆవిష్కరించిన కలెక్టర్



*జనగామ టౌన్, జూన్ 16 (ప్రభాతవార్త) :*

ప్రతీఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత, నాణ్యమైన విద్య, విద్యార్థుల నమోదు పెంచుటకు, విద్యా ప్రాముఖ్యతలను కళ్లకు కట్టినట్లు “చిన్నా కన్నా మీకు చదువేరా మిన్నా “ అంటూ రవీందర్ అల్లూరి రాసిన బడిబాట ప్రేరణసాంగ్ రవీందర్, వసంత టీచర్, జ్యోతి టీచర్, యువగానంచేసి వీడియోగా చిత్రీకరించిన వీడియో సాంగ్ ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఈఓ భోజయ్య, ఓబుల్ కేశ్వాపూర్ జడ్పీహెచ్ఎస్ రవీందర్, జడ్పీహెచ్ఎస్ పెంబర్తి వసంత, జ్యోతి, యువనలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఓబుల్‌కేశ్వాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.నర్సింహారెడ్డి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కె.సురేందర్‌రెడ్డి, ఎం.లింగం గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

*జనగామ టౌన్, జూన్ 16 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని సెస్టన్ పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల 1995-96లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు నోటుబుక్స్, పెన్స్, స్లేట్స్ పెన్సిల్స్, పరీక్షాప్యాడ్స్ ఇతర వస్తువులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల 24వ తేదీన జరిగిన ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన టీచర్లని సన్మానించుకున్నామని, ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేదవర్గానికి చెందినవారని, వారికి నోటుబుక్స్ అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సమ్మ తెలపడంతో విద్యార్థులందరు కలిసి సోమవారం నోటుబుక్స్ అందించామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బక్క ప్రవీణ్, ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సమ్మ, సిబ్బంది జాన్సన్ జయశీల, పూర్వ విద్యార్థులు ఆకుల ప్రసాద్, మల్లేష్, ఆదిలక్ష్మీ, మాధవి, కృష్ణ కొడ, ప్రమోద్, శ్రీధర్, పవన్, యేలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీలో ఘనంగా అక్షరాభ్యాసం

*జనగామ రూరల్, జూన్ 16 (ప్రభాతవార్త) :*



గానుగుపహాడ్ గ్రామం సెంటర్‌వన్‌లో అమ్మమాట అంగన్వాడిబాటలో సోమవారం నూతనంగా నమోదైన పిల్లలతో అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలో పౌష్టికాహారంతో పాటు విద్య ఆట,పాటలతో నేర్పించడం జరుగుతుందని, ప్రతిరోజు అంగన్వాడికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారద, ఆశ వర్కర్లు, ఆయమ్మలు పాల్గొన్నారు.

### విద్యను వ్యాపారం చేస్తున్న వాణిస్కూల్ యాజమాన్యం

*బచ్చన్నపేట, జూన్ 16 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేటలో ఉన్నటువంటి వాణి హైస్కూల్లో విద్యార్థులకు చట్టానికి విరుద్ధంగా స్కూల్ స్టేషనరీ సామాగ్రి ఇష్టానుసారంగా నచ్చిన రేట్లకు బుక్స్, డ్రెస్సులు అమ్మకాలు నిర్వహిస్తున్నారని, స్కూల్ స్టేషనరీ సామాగ్రిని సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ డిమాండ్ చేస్తూ స్కూల్ ఆవరణలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దండగల మురళి కృష్ణ మాట్లాడుతూ విద్య చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న వాణిస్కూల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మండలకేంద్రంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఇండ్ల నిర్మాణంలో ప్రతి ఇంట ఆనందాల హరివిల్లు ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జూన్ 16, ప్రభాతవార్త

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి ఇంట ఆనందాల హరివిల్లు విలసిల్లుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడంతో ఆ కార్యక్రమాన్ని నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని రుద్రగూడెం లెంకాలపల్లి, రంగాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే దొంతి లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేయడంతో పాటు ఇందిరమ్మ గృహ నిర్మాణానికి సంబంధించిన ముగ్గులు పోయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని నిరుపేదలకు మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చడంతో పాటు అన్ని విధాల మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నేడు అధికారంలోకి



రాగానే ఒక్కటి ఒక్కలి నెరవేరుస్తూ అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలను అందించే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. పేదవాడి సొంతింటి నిర్మాణాలకు నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేదలకు మంజూరి పత్రాలను ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయడం కోసం ప్రారంభించే కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఏ పార్టీకి చెందిన వారైనా రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఇందిరమ్మ గృహాలను నిర్మించి తీరుతామని ఆయన తెలిపారు. అనంతరం ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులను అప్యాయంగా పలకరించడంతో పాటు వారితో ఫోటో పోతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నరసింహామూర్తి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి అంజలి మోహన్, పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మునేందర్, జిల్లా కార్యదర్శి మాలోతు రమేషన, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, మాజీ సర్పంచ్ కదుదూరి కట్టయ్య, జెట్టి రామ్మూర్తి, బత్తిని మహేష్, బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

## -అర్హులైన వారికి గృహాలు అందేలా చేస్తాం

దుగ్గొండి, జూన్ 16, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంలాంటివని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట, మహ్మదాపురం గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందేవిధంగా చేస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు త్వరగా గృహాలను పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాబు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, డ్యాగం శివాజి, రొట్టె రమేష్, దంజ్యానాయక్, డ్యాగం శివాజి, కొలిపాక భాస్కర్, గిన్నె స్వామి, శోభన్‌బాబు, గొల్లపెల్లి రాము, శ్రీనివాస్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న పీసీసీ సభ్యులు

నర్సంపేట, జూన్ 16, ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొన్నారు. నర్సంపేట నియోజకవర్గ పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నర్సంపేట పట్టణానికి చెందిన 9, 19 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇండ్ల నిర్మాణ పనులను టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ భూమి పూజా చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కొలువుల వెంకటేశ్వర్లు, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో దొడ్డ మోహన్‌రావు సంస్మరణ సభ

నర్సంపేట, జూన్ 16, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డా.దివ్వెల మోహన్‌దాస్, సూపరిండెంట్ డా.కిషన్ ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేయుచున్న అన్ని హెడ్ హాఫ్ డిపార్డుమెంట్ ప్రొఫెసర్స్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్స్, సిబ్బందితో కలిసి దివి.14-6-2025రోజున దివంగతులైన స్వర్గీయ డా.మోహన్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని 2నిమిషాలు మౌనం పాటించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల స్థల దాత, మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా సమాజ సేవ పరమవాదిగా భావించి అనేక గొప్ప దాన ధర్మాలు చేసి అందరి హృదయలలో సుస్తీర స్థానం పొంది మన అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిధంగా అడగగానే ఆపరేషన్ థియేటర్ పరికరాలు ఇప్పించారని అతని ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.



# యాకయ్య ఆకస్మిక మరణం పేదల పోరాటాలకు తీరనిలోటు

## -ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, జూన్ 16, ప్రభాతవార్త



ఎంసిపిఐయు డివిజన్ కమిటీ సభ్యుడు పట్టణ నాయకులు కుక్కల యాకయ్య ఆకస్మిక మరణం పేద ప్రజల ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్‌లో అమరజీవి కుక్కల యాకయ్య అనారోగ్యంతో ఆకస్మికంగా ఆయన స్వగృహంలో చనిపోగాగ ఆయన మృతదేహాన్ని సందర్శించి పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి కుక్కల యాకయ్య పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా నర్సంపేట పట్టణ నాయకుడిగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎర్ర జెండా పట్టి నిరంతరం పరితపించి పోరాడిన నిస్వార్థ జీవి అని ఆయన లేని లోటు పార్టీకి ప్రజా ఉద్యమాలకు ఎనలేని లోటని ఆయన ఆశన సాధనకు కష్టజీవుల సమస్యల పరిష్కారానికి సమ సమాజ స్థాపనకు ప్రతి కార్యకర్త సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి కుక్కల యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన మృతి సంతాపంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాషుక్, డివిజన్ కమిటీ సభ్యులు మోటం సురేష్, బండారి మల్లేశం, జ్యోతిబస్ నగర్ బస్ కాలనీవాసులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నెక్కొండ, జూన్ 16, ప్రభాతవార్త

మండలంలోని అప్పలరావుపేట గ్రామానికి చెందిన రావుల అశోక్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ జడ్పీఎస్ఎస్ నెక్కొండ 94-95 క్లాస్‌మెంట్స్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి మేమున్నామని భరోసానిస్తూ ఆయన దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ. 40వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఏకాంబరం, కందిక చెన్నకేశవులు, పాకలపాటి రవిబాబు, కొయ్యడి శ్రీనివాస్, కుడికాల ప్రదీప్, బొమ్మెరబోయిన రమేష్, దాసరి నాగరాజు, తురాయి రాజేంద్రప్రసాద్, వడ్డే మనోహర్, మురారిశెట్టి కరుణాకర్ వ్యాసం అశోక్, కర్పూరపు వెంకటేశ్వర్లు, పలుసం రాజేందర్, వంగ శ్రీనివాస్‌శెట్టి, ఊడుగుల మధుసూధన్‌రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

నర్సంపేట, జూన్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించాలని పలువురు సామాజిక సేవలకులు జిల్లా కలెక్టర్ సత్యశారదకు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. స్కూల్‌లలో చదువుతున్న ప్రతి విద్యార్థికి డైరీ ఇవ్వాలని, విద్యార్థులకు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు నియంత్రించాలని, పౌష్టికాహారం మెనూ ప్రకారం తాగునీరు, అన్ని స్కూళ్లలో క్వాలిఫైడ్ టీచర్లతో మాత్రమే విద్య భోదన చేయాలని, బయోమెట్రిక్ సిస్టమ్ ప్రకారం ప్రవేశం, నిష్క్రమణలను పటిష్టంగా అమలు పరచాలని, విద్యాహక్కు చట్ట ప్రకారం 25శాతం పేద విద్యార్థులకు అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఉచితంగా విద్యను అందించాలని, ప్రభుత్వ స్కూళ్లలో తమ పిల్లల్ని చేర్పించడానికి వచ్చే తల్లిదండ్రులకు భోజన ఏర్పాటు చేసి భోజన నాణ్యతను తెలియజేసి ప్రైవేట్ స్కూల్స్ ధీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రద్ధ, కృషి చూపేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఈ యొక్క వినతిపత్ర సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్వచ్ఛంధ ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, ఎర్రబోయిన రాజశేఖర్, బెజ్జంకి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

### ప్రజావాణీ దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ప్రజాభవన్ హైదరాబాద్ లాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ..ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కుషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 53 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ ౹, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటికే ఓసీపీ 3లో పనులను నిలిపిన గుత్తేదారు

**బకాయిల నెపంతో పనులు బంద్**

**నిలిచిన ఓబీ, బొగ్గు ఉత్పత్తికి విఘాతం**

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

బకాయిలను సింగరేణి సంస్థ చెల్లించటంలో జాప్యం చేస్తుందనే కారణంతో ఎస్విఈఎస్ గుత్తేదారు భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లో సోమవారం నుండి పనులను నిలిపివేశారు. దీంతో ఉపరితల గనిలో జరుగుతున్న ఓవర్‌బర్డెన్ పనులతో పాటు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. గత మూడు మాసాలుగా గుత్తెదారుకు నాలుగు కోట్ల బకాయిలను చెల్లించాల్సి ఉండగా జాప్యం చేయటం మూలంగా అక్కడ పనులను నిలిపివేశారు. కేటికే ఓసీపీ 03 పనులను దక్కించుకున్న గుత్తేదారు ప్రతి రోజు 50 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీయాల్సి ఉంది, అదే విధంగా రోజుకు నాలుగు వేల టన్నుల బొగ్గు వెలికితీయాల్సి ఉండగా పనుల నిలిపివేతతో సింగరేణి సంస్థకు నష్టం కలిగింది. సదరు కాంట్రాక్టర్ ఓసీపీలో పనిచేస్తున్న ఆఫ్‌లోడింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాల్సి ఉండటంతో పాటు ఇతర పనులు చేస్తున్న క్రమంలో సింగరేణి సంస్థ గత మూడు మాసాలుగా బిల్లులను చెల్లించకపోవటంతో పనులు నిలిచిపోయాయి. కేటికే ఓసీపీ03లో పనులు నిలిపివేతతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి.

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*



యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో, జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంఈ సంవత్సరానికి థీమ్‌గా ఎన్నుకొని మనసు శాంతంగా ఉంటే ఎన్నో రకాల సమస్యలు తొలగుతాయని అన్నారు. యోగా ఒక జీవన విధానం మంచి ఆరోగ్యం కోసం ప్రతి దినం సాధన చేయాలని సూచించారు. యోగాను జీవన విధానంగా తీసుకుంటే శాంతి, సంతృప్తి, సోదరభావన, విశ్వ మానవ దృష్టి అలవడుతాయని అన్నారు. జీఎం కార్యాలయం సిబ్బందిచే యోగా గురువు ఆంజనేయులు ఆసనాలు వేయించటం జరిగింది. జీఎం హెచ్ఆర్‌డి వెంకట్రామిరెడ్డి, ఎస్ఓటుజీఎం కవీంద్ర, ఏజీఎం జోతి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, కేటికే 5 గని ఇంచార్జీ మేనేజర్ ఆర్ చంద్రశేఖర్, ఐటి మేనేజర్ రజనీ, పర్చేస్ అధికారి ప్రదీప్, డివైపీఎం గుండు రాజు, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఆసిఫ్‌పాష, బి మదుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీఎం హెచ్ఆర్‌డికి ఘన సన్మానం

*భూపాలపల్లి, జూన్16, ప్రభాతవార్త*

పదోన్నతి పొంది సింగరేణి జీఎం హెచ్ఆర్‌డిగా బదిలీపై వెళుతున్న టి వెంకట్రామిరెడ్డిని సోమవారం రెస్క్యూ స్టేషన్ కార్యాలయంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేటికే ఓసీపీ 2 ప్రాజెక్టు అభివృద్ధికి వెంకట్రామిరెడ్డి చాలా కృషి చేశారని, అదే విధంగా సీఎంఓఏఐ ప్రసిడెంట్‌గా ఉద్యోగుల హక్కుల సాధన కోసం పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, జీవిటీసీ మేనేజర్ రామన్, రెస్క్యూ ఇంచార్జీ పూర్ణచందర్, జేఎంఓ ఆంజనేయులు పాల్గొన్నారు.




## నేడు జిల్లాలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

*ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నందున సోమవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెన్నాపూర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు.నేడు ఉదయం 8 గంటలకు హైదరాబాదులోని బేగంపేట్ ప్రజా భవన్ నుంచి ప్రయాణమై ఉదయం 11 గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారని తెలిపారు. అక్కడ అధికారులతో మరియు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారన్నారు.11:10 11:40 గంటల మధ్య చెన్నాపూర్ గ్రామంలో నిర్మితమైన 33/11 కె.వి. ఉపస్టేషన్‌ను ప్రారంభిస్తారని, అనంతరం 11:40 గంటలకు చెన్నాపూర్ నుంచి మంజూర్ కు ప్రయాణం అవుతారని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 12:45 గంటల వరకు మంజూర్ నగర్, భూపాలపల్లి మండలం, నవాబుపేట, చిట్యాల మండలం, ధర్మారావుపేట, ఘనపూర్ మండలంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్లుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.12:45 01:30 గంటల వరకు మంజూరు నగర్ లో జరిగే ప్రజాసభలో పాల్గొంటారని అన్నారు. అనంతరం భోజన విరామం ఉంటుందని 02:30 04:00 గంటల వరకు కెటీపీపీ గెస్ట్ హౌస్‌లో సింగరేణి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు.సాయంత్రం 4:00 గంటలకు జయశంకర్ భూపాలపల్లి నుండి ఖమ్మం జిల్లా ప్రయాణమవుతారని రాత్రి 7:30 గంటలకు ఖమ్మం చేరుకొని అక్కడ రాత్రి బస చేస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో జరుగుతున్న విద్యుత్, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.

## వర్షాభావం కారణంగా బైక్ ర్యాలీ రద్దు

**కాంగ్రెస్ పార్టీ కాటారం**

**మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, జూన్ 16, ప్రభాతవార్త*

తీవ్ర వర్షాభావం కారణంగా సోమవారం కాటారం మండలంలోని గంగారం మూలమలుపు నుండి గారేపల్లి వరకు నిర్వహించదలచిన బైక్ ర్యాలీ రద్దు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. త్వరలోనే కొత్త తేదీని తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

## క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల

*ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో నడిచే క్రీడా పాఠశాలల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఎల్ విజయలక్ష్మి ౹, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డివైఎస్ఓ సిహెచ్ రఘు, ఆర్డిఓ రవి, ఏఎంఓ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్‌కి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.

## గొర్లవీడు లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా డిడబ్ల్యూఓ మల్లీశ్వరి**

*భూపాలపల్లి రూరల్, జూన్ 16, ప్రభాతవార్త:*



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం గొర్లవీడులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీ డబ్ల్యూ ఓ మల్లీశ్వరి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ తప్పకుండా అంగన్వాడీలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. దీని ద్వారా పిల్లలకు పౌష్టికాహారంతో పాటు మానసిక శారీరక మీద అభివృద్ధికై ఆటపాటలతో విద్యా అందించడం జరుగుతుంది . దీనివల్ల పిల్లల మెదడు అభివృద్ధి జరుగుతుందని అంగన్వాడీలు ప్రైవేట్ స్కూలుకి దీటుగా పిల్లలకి నర్సరీ ఎల్కేజీ, యూకేజీ, బుక్స్ ప్లే మెటీరియల్ అందించడం జరుగుతుందని కాబట్టి అందరూ పిల్లలను అంగన్వాడికి పంపించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసాలు పిల్లలతో జరిపించారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్లు సరోజన కవిత శారద మమత సుదేశ సునీత గ్రామస్తులు, తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది..

# ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలి

**-యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన**

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్**



*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*

ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కార్యాలయంలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 'వన్ ఎర్త్-వన్ హెల్త్' ను ఘనంగా నిర్వహించబడనుందని దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలు యోగా సాధనలో పాల్గొనాలని అన్నారు. ప్రతి ఒక్కరి దినచర్యలో యోగా ఒక భాగం కావాలన్నారు. యోగా ఆచరణతో ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ శ్రావణ్‌కుమార్, విజయ్‌కుమార్, ప్రసాద్, కె.వి రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిసి అనిల్‌కుమార్, డిపిఓ నిలోహన, డిపిఎం ఆయుష్, శ్రావణ్‌కుమార్, కమల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

*మరిపెడ,జూన్16,(ప్రభాతవార్త):*



మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న మండలస్థాయిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో అనితాదేవి తెలిపారు. బుధవారం మరిపెడ మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో వారు మాట్లాడుతూ 2025-26విద్యా సంవత్సరంలో హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో నాల్గవ తరగతి ప్రవేశాలకు బాల, బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఉదయం 10గంటలకు మరిపెడ హైస్కూల్లో స్టడీ సర్టిఫికెట్, ఫోటో, ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని తెలిపారు. హకీంపేటలో బాలికలకు 20సీట్లు, బాలురకు 20సీట్లు, కరీంనగర్‌లో బాల,బాలికలకు చెరో 20సీట్లు, ఆదిలాబాద్‌లో బాలబాలికలకు చెరో 20సీట్లు, మొత్తం 120సీట్లకు ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండలస్థాయిలో ఎంపికైన వారికి జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

*బయ్యారం,జూన్16,(ప్రభాతవార్త):*



దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోదీ 11ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందించారని, బిజెపి పాలనకు ప్రభుత్వం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణలో అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేంద్ర బిజెపి ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే పాలన సాగిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఊకె రామ్మూర్తి తెలిపారు.

## రుణాలు మాఫీచేసి కొత్తరుణాలు అందించాలి

*గార్ల, జూన్16 (ప్రభాతవార్త):*

పెండింగ్‌లో ఉన్న రైతు రుణాలను మాఫీ చేసి పంటల పెట్టుబడి కోసం కొత్తరుణాలు అందించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కొత్తరుణాలు అందించాలని కోరుతూ సిఐపై మండల కమిటి ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంకు దార్న కార్యక్రమం చేపట్టి కార్యాలయంలో వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎటువంటి షరతులు లేకుండా రైతులకు కొత్తరుణాలు మంజూరు చేయాలని, పంట బోనస్ సొమ్మును విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండలకార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగం రమేష్, సింగు రమేష్, మద్దివంచ మాజీ ఉపసర్పంచ్ లావుడ్య భీముడు, కట్టెబోయిన పిచ్చయ్య, చౌకా భిక్షం, పొన్నం వెంకటేశ్వర్లు, గుగులోత్ సక్రు, ఉపేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

## డాక్టరేట్ పట్టాపొందిన గార్లమండలవాసి భావ్‌సింగ్


*గార్ల, జూన్16 (ప్రభాతవార్త):*



రాజీవ్‌గాంధీ యూనివర్సిటి ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్(ఐఐఐటి) బాసర కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరు విభాగానికి అధిపతి(హెచ్ఓడి)గా పనిచేస్తున్న గార్లమండల పరిధి సీతంపేట గ్రామానికి చెందినభూక్య భావ్‌సింగ్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి డాక్టరేట్ డిగ్రీ పూర్తిచేసి పట్టాపొందినట్లు భావ్‌సింగ్ తెలిపారు. ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్‌ల కోసం ఇండక్టివ్ కపుల్డ్ వైర్‌లెస్ చార్జింగ్ అనే అంశంపై సిబిఐటి హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ జి.సురేష్‌బాబు గైడ్‌గా, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్‌బి.మంగు సహగైడ్‌గా వ్యవహరించి మార్గదర్శకాలు అందించగా పూర్తిచేసినట్లు ఆయన పేర్కొన్నారు. తండ్రి లాల్యి సీతంపేట గ్రామంలో కూలీపనులు చేస్తు నావెన్నంటే ఉండి పరిశోధనకు సహకరించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈపరిశోధన భవిష్యత్‌లో విద్యుత్ వాహనాల అభివృద్ధికి మేలుకొల్పే దిశగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడ్డారు. సాంప్రదాయక గ్రామీణ నేపథ్యాన్ని అధిగమించి, అధునాతన టెక్నాలజీ పరిశోధనలో విశిష్టంగా కృషిచేయడం గర్వకారణంగా ఉందని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ వీసి ప్రొఫెసర్ గోవర్ధన్ అభిప్రాయపడ్డారు. ఓఎస్‌డి ప్రొఫెసర్ మురళీధర్‌న్, తదితరులు అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి వరకు మంచిమార్కులతో విద్యను పూర్తిచేసిన పూర్వవిద్యార్థి మండలవాసి భూక్య భావ్‌సింగ్ డాక్టరేట్ పట్టాపొందడాన్ని హర్షిస్తు విద్యాలయ కరస్పాండెంట్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, మునీర్, బాలరాజు అభినందనలు తెలిపారు.

## కబ్జాదారులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

*గార్ల, జూన్16 (ప్రభాతవార్త):*



పెద్దచెరువు దురాక్రమణ చేసిన కబ్జాదారులపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని దురాక్రమణకు గురైన భూములను చెరువులోనే కలపాలని న్యూడెమక్రసీ మండల కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. శిఖంభూములు కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్‌ని హైదరాబాద్‌లో కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుగులోత్ శ్రీనుతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కబ్జాకు గురైన శిఖంభూములలో కబ్జాదారులు లోతట్టు భూములలో బావులు, బోర్లు వేసి కరెంట్ స్తంభాలు వేయించుకొని అక్రమపద్దతిలో వాడుకుంటు మోటార్లతో నీటిని మెట్టభూములకు అందించుకుంటున్నారని దీంతో చెరువు పరిధిలో వేలరూపాయలు ఖర్చుపెట్టి పండించినా ,ఇవరికి నీరు సరిగా అందక పంటచేతికందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. శిఖంభూములు సర్వేచేశారే కాని చెరువు హద్దులు, బౌండరీ వేయకుండా వదిలేసారని, ఇప్పటికైనా ట్రెంచ్ ఏర్పాటు చేసి కబ్జాభూమిని కాపాడాలని కోరారు. ఈసందర్భంగా ఎంపి బలరాంనాయక్ సానుకూలంగా స్పందించి తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి చెరువు శిఖంభూములకు రక్షణ జరిపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

## బయ్యారంలో విద్యుత్ అధికారుల మొబైల్ నెంబర్ల మార్పు

*బయ్యారం,జూన్16,(ప్రభాతవార్త):*

బయ్యారం మండలంలో విద్యుత్ అధికారులు, సబ్‌స్టేషన్‌ల నంబర్ల మార్పు చేయడం జరిగిందని మండల ఏఈ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన నెంబర్ల ప్రకారం కొత్తపేట ఏఈ సుమన్-8712481617, సందీప్ సబ్ ఇంజనీర్- 8712481618, బయ్యారం సబ్‌స్టేషన్-8712481612, బయ్యారం లైన్ ఇన్‌స్పెక్టర్ సలీం-8712481615, కొత్తపేట సబ్‌స్టేషన్-8712481613, కొత్తపేట లైన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్-8712481614 పైన పేర్కొన్న నెంబర్లను విద్యుత్‌శాఖ సమాచారం నిమిత్తం సంప్రదించవచ్చని బయ్యారం మండల ఏఈ సుమన్ తెలిపారు.

## జాగ్రత్తలతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,జూన్16,(ప్రభాతవార్త):*



ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ఉండొచ్చని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. సోమవారం మండలంలోని బాబోజిగూడెం గ్రామంలో టీబి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో జలుబు, దగ్గు, ఒళ్లునొప్పులు, బిపి, షుగర్ టెస్టులు చేయడం జరిగింది. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో 55మందిని పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్‌లు సుదర్శన్, ఆచార్యులు, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, కీర్తి, అశ్విని, ఆశ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీతో చర్చలు జరుపాలి

*బయ్యారం,జూన్16,(ప్రభాతవార్త):*



ఆదివాసీలపై జరుపుతున్న యుద్దాన్ని తక్షణమే విరమించి మావోయిస్టు పార్టీలతో చర్చలు జరుపాలని న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఈ నెల 17న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సంబందిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనిజ సంపదను బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టాలని దురుద్దేశంతో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన ఆదివాసిలను, పేదల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతమారుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోదీ సర్కార్ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేస్తూ హైద్రాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆటో ప్రమాదంలో మహిళ మృతి

*బయ్యారం,జూన్16,(ప్రభాతవార్త):*



మండలంలోని అల్లిగూడెం గ్రామపంచాయతీ బోటితండాకు చెందిన మాలోతు అమల(25) రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతిచెందింది. గ్రామస్థుల కథనం ప్రకారం మృతురాలి కుటుంబం మొక్కులు చెల్లించుకునేందుకు మొదటగా కురవి ఆలయానికి ఆటోలో వెళ్తున్న క్రమంలో బేతోలు గ్రామ సరిహద్దులో ఆటో ప్రమాదానికి గురికావడంతో ఆటోల ప్రయాణిస్తున్న అమల అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# గ్రామపంచాయతీ భవనానికి మోక్షం ఎప్పుడో

**-పనులు పూర్తి అయినా**

**ప్రారంభం కాని భవనం**

చిన్నగూడూరు,జూన్16,(ప్రభాతవార్త)

ప్రభుత్వ కార్యాలయాలు అంటే శంకుస్థాపన మొదలు ఎప్పుడు పూర్తి అవుతాయో ఎవరికి తెలియదు. అలాంటిది పనులు మొత్తం పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోకుండా భవనం వివరాల్లోకి వెళితే మండలంలోని మెగ్యతండాలో నూతనంగా నిర్మించబడిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి అయినా ప్రారంభం కాలేదు. గ్రామ పంచాయతీకి సరైన భవన




సదుపాయం లేక అద్దె భవనాల్లో ఉంటున్న మెగ్యతండాలో గ్రామపంచాయతీ భవనం పూర్తి అయిన గ్రామపంచాయతీ అధికారుల ఆదీనంలోకి మూడు నెలల క్రితమే వెళ్లినా ఇంకా ప్రారంభం కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. ఎంపిడివో రామారావు వివరణఇటీడిప ద్వారా మెగ్యతండా గ్రామ పంచాయతీ భవనం పూర్తి అయిందని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

# తొర్రూరు వార్త

## విడియో కాన్ఫరెన్సుల్లో సిఎంతో రైతుల ముఖాముఖి

నెల్లికుదురు,జూన్ 16, (ప్రభాతవార్త)



మండలంలోని మూడు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్సు యూనిట్ల ద్వార తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించిన విడియో కాన్ఫరెన్సుల్లో నిర్వహించిన రైతులతో ముఖాముఖ కార్యక్రమంలో మండలంలోని రైతులు,అధికారులు పాల్గొన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మిన్ తెలిపారు.కాగ నెల్లికుదురు రైతు వేదికలో ఏఒ.,నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి,మునిగలవీడు రైతు వేదికలో తమశీల్దార్ నరేష్,ఆలేరు రైతు వేదికలో ఎంపిడిఓ బాలరాజు,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్నలతోపాటు అయా క్లస్టర్ గ్రామాల రైతులు అయా క్లస్టర్ల ఈఓలు వల్లంల ప్రవీణ్, ఇస్రావత్ రవి నాయక్,అడ్డగట్ల ప్రతిభ, రాంపెల్లి చందనలతోపాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలను తెలియజేయడం కొరకే రైతు నేస్తం

నర్సింహులపేట,జూన్16 (ప్రభాతవార్త):



వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేయడమే కొరకే రైతు నేస్తం కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పెద్దనాగారం,జయపురం క్లస్టర్ల లోని రైతు వేదిక కార్యాలయాల్లో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం మరియు రైతుబరోసా విడుదల సందర్బంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.పండుగ వాతావరణం లో తోరణాలను,రంగవల్లులతో రైతు వేదికను అలంకరించారు.రైతులకు తగిన ఏర్పాట్లు చేశారు. ఏఈఓ లు రైతులు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూర్ విద్యార్థికి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు

తొర్రూరు, జూన్ 16 (ప్రభాతవార్త)




ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న గడల రామ్ చరణ్ సోమవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. గతంలో రామ్ చరణ్ 436 మార్కులతో రాష్ట్రస్థాయిలో బైపీసీ విభాగంలో మూడో ర్యాంకు సాధించగా తిరిగి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా హన్మకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేవీఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి తమ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేసిన గడల రామ్ చరణ్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా రామ్ చరణ్ ఉత్తమ ఫలితాలు సాధించి అత్యంత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ ప్రతిభ కళాశాల అధ్యాపక బృందం ఉత్తమ విద్యా బోధన,కళాశాల డైరెక్టర్ల నిరంతర పర్యవేక్షణ వల్లనే తాను రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

## గడ్డి మందు సేవించి ఒకరు మృతి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 16



మతిస్థిమితం లేని వ్యక్తి గడ్డి మందు సేవించి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం కోమటిపల్లి గ్రామానికి చెందిన బోల్ల నాగరాజు తండ్రి అబ్బయ్య వయస్సు 37 వ్యక్తి గత కొంత కాలంగా మతిస్థిమితం లేక మానసిక అనారోగ్యం తో బాధపడుతూ వున్నాడని ఆదివారం రోజు సాయంత్రం సమయంలో వాళ్ళ వ్యయసాయ భూమి దగ్గర వెళ్లి గడ్డి మందు త్రాగగా చుట్టు పక్కల వాళ్ళు గమనించి 108 అంబులెన్స్ లో మహబూబాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించినట్లు చికిత్స పొందుతూ సోమవారం ఉదయం సమయంలో చనిపోయాడని మృతుని తండ్రి అబ్బయ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు

## స్పోర్ట్స్ స్కూల్లలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 16

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18న మండల స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ. జే రూపా రాణి సోమవారం పత్రికా ప్రకటన లో తెలిపారు 2025 26 విద్యా సంవత్సరానికి హాకీంపేట్ 40 కరీంనగర్ 40 ఆదిలాబాద్ 40 లో బాల బాలికలకు సీట్లు ఉన్నాయని 01092016 నుంచి 30082017 మధ్య జన్మించి 8 నుంచి 9 ఏళ్ల వయస్సు ఉండాలని స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశాలకు బాల బాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయని ఆసక్తిగల బాల బాలికలు ఉదయం 10 గంటలకు ఇనుగుర్తి హై స్కూల్ లోనే స్టడీ సర్టిఫికెట్ పాస్ ఫోటో ఆధార్ కార్డ్ జనన ధ్రువీకరణ పత్రం మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని సూచించారు మొత్తం 120 సీట్ల భర్తీ ఉంటుంది అని పేర్కొన్నారు విద్యార్థులు ఆన్లైన్ tgss.telangana.gov.in వివరాలు నమోదు చేసుకోవాలన్నారు మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని వారు కోరారు

## బెల్లం పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు

నరసింహుల పేట.. జూన్16.. ప్రభాతవార్త.

నరసింహుల పేట మండలం లాలీ తండ గ్రామంలో ఒక ఇంట్లో ఉన్న రెండు బస్తాల నల్ల బెల్లం ఐదు బస్తాల పట్టిక పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఎవరైనా ప్రభుత్వం నిషేధించిన వస్తువులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 16



మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు నేస్తం ప్రోగ్రాం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం వీడియో కాన్ఫరెన్స్ ను మండల వ్యవసాయ విస్తరణ అధికారి భూక్యా మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాంరెడ్డి, ఏ ఈ ఓ భాస్కర్, చిన్నాల కట్టయ్య, దార్ల రామ్మూర్తి, మిట్టు నాయక్, సూర్య నాయక్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకై ధరఖాస్తుల ఆహ్వానం

చిన్నగూడూరు,జూన్16,(ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కొరకు హాకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో 2025-26సంవత్సరానికి 3వ తరగతి పాసైన విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రవికుమార్ సోమవారం తెలిపారు. అడ్మిషన్‌ల ఎంపిక కోసం ఈ నెల 18వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాద్యాయులు ఇట్టి విషయాన్ని గమనించి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

## క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

**జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్**

నర్సింహులపేట,జూన్16 (ప్రభాత వార్త)



క్రాంతికుమార్ కుటుంబాన్ని ఆదుకుంటా మనివిద్యుత్ శాఖలో మంచి ఉద్యోగిని కోల్పోయాం అని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ సోమ వారం అన్నారు. దోర్నకల్ లో ఏ ఎల్ ఎం గా విధులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన బోగి క్రాంతి కుమార్ కుటుంబాన్ని నర్సింహులపేటలో పరామర్శించి ఓదార్చారు. 50కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సేఫ్టీలను వాడుతూ రక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు.అవగాహన కల్పిస్తున్నా సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.సిబ్బంది ఎర్త్ పైపులను వాడాలని హెచ్చరిస్తున్నా పాటించడం లేదన్నారు.ప్రతి ఒక్కరు విద్యుత్ ప్రమాదకరమని గుర్తించాలని, పొలాల్లో పశువుల వెంట కాపరులు లేకపోవడంతో అక్కడక్కడ తీగలు తెగినప్పుడు అవి విద్యుత్ షాక్ గురై మృతి చెందుతున్నాయని,పశువుల వెంట కాపరులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ఎల్ సి తీసుకున్నప్పుడు సిబ్బంది వెంట ఎవరైనా ఉండే విధంగా ఉన్నతాధికారుల సమావేశం నిర్వయించడం జరిగిందని తెలిపారు.ఎల్సి తీసుకునే ముందు విద్యుత్ శాఖ కల్పించిన యాప్ ను తప్పనిసరిగా వాడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఈ మధుసూదన్,స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్,లైన్ మెన్ చలమయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.




# గూడూరు మండలానికే ప్రథమ ప్రాధాన్యత

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి

## మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



*గూడూరు, జూన్ 16, ప్రభాతవార్త*

ఏజెన్సీ వెనకబడిన ప్రాంతంగా ఉన్న గూడూరు మండల అభివృద్ధికే తాము ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మండలంలో విస్తృతంగా అమలు చేయడం జరుగుతున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని వచ్చే స్థానిక ఎన్నకల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసేందుకు స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని ఏ మండలంలో లేని విధంగా గూడూరు మండలంలో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. తాజాగా రూ.200 కోట్లతో మంజూరైన యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను గూడూరు మండలంలో ఏర్పాటు చేయడం మామూలు విషయం కాదని, పూర్తి స్థాయిలో తాను ప్రత్యేక శ్రద్ధ చూపి దీనిని సాధించడం జరిగిందన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వానికి అండగా నిలవాలని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ సత్తాచాటాలని అన్నారు. మండలానికి 669 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా ఇప్పటివరకు 576 ఇళ్లకు మంజూరు పత్రాలు జారీ అయ్యాయన్నారు. నియోజకవర్గానికి మళ్లీ అదనంగా వెయ్యి ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో మండలానికి మరో 300 ఇళ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. అత్యధికంగా గిరిజన కుటుంబాలు ఉన్న మండలం కావడం వల్ల అదనపు కోటా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 58 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు. అనంతరం కొన్ని ఇళ్లకు ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిఓ సత్యనారాయణ, హౌజింగ్ ఎఇ ప్రవీణ్, సిఐ సూర్యప్రకాష్, పంచాయతి కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కొమ్మాలు, వెంకటేశ్వర్లు, శ్రీపాల్‌రెడ్డి, స్వామి, నరేష్‌రెడ్డి, రసూల్, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చి ఎన్నికలకు వెళ్లండి

## డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

## మాజీ ఎంపి సీతారాంనాయక్

*గూడూరు, జూన్ 16, ప్రభాతవార్త*



ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని మాజీ ఎంపి సీతారాంనాయక్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మండలంలో సోమవారం నిర్వహించిన వికసిత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అంతకు ముందు పదేళ్లు కుటుంబ పాలన సాగితే ఇప్పుడు మోసపూరిత పాలన జరగుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడుస్తున్నా ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలతో కాలయాపన చేస్తూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని, దీనిని మానుకొని ప్రజాసంక్షేమం కొరకు పని చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులు రైతు భరోసా కొరకు ఎదురు చూస్తున్నారని, మహిళలు రూ.2500 ఆర్థికసాయం కొరకు వేచి చూస్తున్నారని అన్నారు. ఆనాడా ప్రధాని వాజ్‌పేయ్ ఆధ్వర్యంలోనే ఎస్సీ, ఎస్టీ కమీషన్ల ఏర్పాటు జరిగిందని, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ప్రారంభించి గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి బాటలు వేసారని, గిరిజన, బహుజన విద్యార్థుల భవిశ్యత్తును మార్చాలనే లక్ష్యంతో ఆనాడే ఏకలవ్య పాఠశాలల వ్యవస్థను ప్రారంభించారని అన్నారు. నేడు ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో దేశంలో సుపరిపాలన కొనసాగుతున్నదన్నారు. ప్రజల కోసం వారి సంక్షేమం కోసం పనిచేసేది కేవలం బిజెపి పార్టీయేనని, వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయిని ధర్మారెడ్డి, చెల్పూరి వెంకన్న, మోతీలాల్‌తో పాటు రాంబాబు, రాసమల్ల వెంకటేశ్వర్లు, సోము, విజయ, బావుసింగ్, శ్రీశైలం, మల్లన్న, దేవేందర్, కొమ్మాలు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన మధుయాష్కి

*కేసముద్రం, జూన్ 16, ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజి కేసముద్రంలో ఇటీవల మృతి చెందిన గోసుల కొమురమ్మ కుటుంబ సభ్యులను టిపిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, కాంగ్రెస్ ఆదివాసీ జాతీయ నాయకుడు తేజావత్ బెల్లయ్యనాయక్, టిపిసిసి ఓబిసి వర్కింగ్ ప్రసిడెంట్ మేకల వీరన్నయాదవ్‌లు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాముగౌడ్, నరసయ్య, యాదయ్య, కత్తెరశాల శ్రీనివాస్, చిట్ల రవి, మేకల సురేష్, బైరు వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ గృహ నిర్మాణం పూర్తయేదెప్పుడు!?

## పనులు ప్రారంభించి ఆరు మాసాలు!

*గూడూరు, జూన్ 16, ప్రభాతవార్త*



ఒక పక్క ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయడంతో పాటు వారికి మంజూరు పత్రాలు అందజేసి భూమిపూజలు కూడా చేస్తున్నా ఇప్పటి వరకు మాత్రం ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి మాత్రం మోక్షం లేకుండాపోయింది. ఆరు మాసాల క్రితమే ఈ గృహ నిర్మాణ పనులు చేపట్టగా అవి నత్త నడకన కొనసాగుతూ శ్లాబ్ లెవల్‌కు చేరి నిలిచిపోయింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తమకు ప్రభుత్వం అందజేసే రూ.5 లక్షల్లో ఇల్లు ఎలా నిర్మించుకోవాలన్న దానిపై అవగాహన కలిగించేందుకు ముందస్తుగా ఇందిరమ్మ నమూనా గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటి ప్రకారం లబ్దిదారులు తమ ఇళ్లు కట్టుకోవాలనేది దీని లక్ష్యం. ఈమేరకు గూడూరు మండలంలో కూడా నమూన గృహనిర్మాణానికి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్థల సేకరణ చేసి జనవరి మాసాంతంలో ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే కాంగ్రెస్‌పార్టీ అంతర్గత సమస్యల నేపథ్యంలో ఆదిలోనే ఈ నిర్మాణానికి బ్రేకులు పడగా ఆ తర్వాత ఫిబ్రవరి 27న పనుల పర్యవేక్షణకై వచ్చిన సందర్భంగా హౌజింగ్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 42 రోజుల్లో నమూన గృహం నిర్మించాల్సి ఉందని, అయితే గూడూరులో 30 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గొప్పగా చెప్పారు. ఆ తర్వాత నాలుగు మాసాలు కావస్తున్నా ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ప్రదర్శనకు సిద్ధం చేసిన పరిస్థితి లేదు. దీనిపై మండలానికి చెందిన హౌజింగ్ ఎఇ ప్రవీణ్‌ను ప్రశ్నించగా తాను ఇటీవలే కొత్తగా భాధ్యతలు తీసుకున్నానని, నమూన గృహ నిర్మాణం గురించి పూర్తిగా తెలియదని చెప్పారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న తర్వాత ఈ నమూనా గృహాన్ని పూర్తి చేసి ప్రదర్శనకు ఉంచుతారా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనికి అధికారులే సమాధానం చెప్పాలి.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి

*కేసముద్రం, జూన్ 16, ప్రభాతవార్త*



మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణి చేసారు. ఈమేరకు సోమవారం ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా వాటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకోవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యా యులు వేదప్రకాష్, సోమయ్య, నాగరాజు, పార్థసారథి, సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, విజయకుమారి, శ్వేత, శ్రీదేవి పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్‌కు జర్నలిస్టుల సన్మానం

*కేసముద్రం, జూన్ 16, ప్రభాతవార్త*



ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జెనిగల మురళిని టియుడబ్ల్యుజెహెచ్-143 ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈమేరకు సంఘం మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మీజవాన్‌ను శాలువాతో సత్కరించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తన కుటుంబాన్ని వదిలి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్నాడన్నారు. దాయాది పాకిస్తాన్‌కు ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ ద్వారా చుక్కలు చూపించి విషయం తెలిసిందేనని, ఆ దాడుల్లో ఉగ్రస్థావరాలను మట్టు బెట్టారని అన్నారు. ఒక సైనికుడికి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లేనని, సెలవుపై ఇంటికొచ్చిన జవాన్ మురళిని సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ దేశ సేవ చేయడంలో తనకు తన తల్లిదండ్రులు, భార్య అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి, కూన శ్రీను, రవిచంద్ర, దామోదర్, జగన్, వంశీ పాల్గొన్నారు.

# సెల్ట్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 16 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అధ్వర్యంలో 40 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్" క్లాస్సేస్, ఇంగ్లీష్ విభాగ సెమినార్ హాల్‌లో సోమవారం నుంచి ప్రారంభించినట్టు సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనా రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ప్రతీరోజు సాయంత్రం 4.30గంటల నుంచి 6గంటల మధ్య తరగతులు నిర్వహణ జరుగుతుందని, ఇంగ్లీష్ బాషా నైపుణ్యాలతో పాటు, ఇంతర నైపుణ్యాలపై బోధనా ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తరగతులకు హాజరు కావచ్చునని వెల్లడించారు.

# ఘనంగా రైతు నేస్తం కార్యక్రమం

*కొత్తగూడ జూన్ 16 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సావ కార్యక్రమంలో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు ఏవో జక్కుల ఉదయ్, ఎఈఓ రాజు ఆధ్వర్యంలో రైతు వేదిక లో ..రైతు నేస్తం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీగా హాజరైన మండల రైతులు, కాంగ్రెస్ పార్ట మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, పీసీసీ సభ్యులు చల్ల నారాయణరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, డిసిసి జనరల్ సెక్రటరీ బాణోత్ రూప్ సింగ్,నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్,మాజీ ఎంపీటీసీ బుర్కా నరేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ ఈర్య, తోలం అనంతరావు నాజ్య నాయక్, కంగల నాగేశ్వర్రావు, బానోత్ రవీందర్, యంకు, కాట్రోజు బిక్షపతి, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారిలతో కలసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఎలేంద్ర తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. గార్ల మండలం చిన్నకిష్టాపురంకు చెందిన జ్యోతి తనకు ఉండడానికి ఇల్లు లేదని తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని ఆన్‌లైన్‌లో వస్తుందని తనకు ఎలాంటి ఇల్లు మంజూరు కాలేదని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలని కోరారు. నెల్లికుదురు



మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బండారి ఉప్పలయ్య మరికొంత మంది రైతులు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు చెరువు గండ్లు పడి తూము వద్ద ఉన్న మత్తడి పూర్తిగా తెగిపోవడంతో కింద ఉన్న పోలాల్లో ఇసుక మెటలు వేశాయని ఇసుక మేటలను తొలగించి మత్తడి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని అమనగల్ శివారు గుండాలగడ్డ తండా వాసులు తాము తండాలో మంచినీటి కోసం ఏర్పాటు చేసుకున్న చేతిపంపును, డ్రైనేజిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టి తండా వాసులకు ఇబ్బందులకు కలుగచేస్తున్నారని చేతిపంపు, డ్రైనేజిని యదాస్థితిలో ఉంచి తండావాసుల ఇబ్బందులను తొలగించాల న్నారు. ప్రజావాణిలో మొత్తం 97దరకాస్తులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డిఓ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, డిహెచ్ఓ మరియన్న, బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, సురేష్, శ్రీనివాస్‌రావు, రజిత, సత్యనారాయణమూర్తి, రవీందర్, పవన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ద్వారా రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి

**-జిల్లాలో 35వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభం**

**-వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో మాట్లాడిన మహిళా రైతులు**





*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్16,ప్రభాతవార్త:*

రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రైతువేదికల్లో ఏర్పాటు చేసిన 1031 వీడియోకాన్ఫరెన్స్ యూనిట్లు, మహబూబాబాద్ జిల్లాలో 35వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఏటిగడ్డతండా రైతువేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమాండ్లపల్లి శివారు చంద్రుతండాకు చెందిన అజ్మీర ద్వాలీ అనే మహిళా రైతుతో మాట్లాడి ఆమె సాగుచేస్తున్న వంట వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ద్వాలీ అనే రైతు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ తనకు రైతు రుణమాఫి కింద 1లక్ష 65వేల 509 రూపాయలు మాఫి అయిందని రైతు భరోసా కింద రూ.12వేలు తన ఖాతాలో జమ అయ్యాయని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి, వ్యవసాయశాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియన్న, తహశీల్దారు రాజేశ్వర్‌రావు, ఏవో తిరుపతిరెడ్డి, ఆయిల్‌ఫెడ్ మెంబర్ వల్లూరి కృష్ణారెడ్డి, రైతులు సత్తిరెడ్డి, రవి, బుచ్చిరెడ్డి, సిబ్బంది పూజిత, సాయిప్రకాష్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పై జాప్యం తగదు

**పరిష్కరించుటలో నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

**వివిధ శాఖల వారిగా 127 దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 16 ప్రభావతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి రాగానే చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం చేస్తే సంబంధిత శాఖ బాధ్యుల పై చర్యలు తప్పవని, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి ౹, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జడ్పీ



సీఈఓ రామిరెడ్డి, హౌజింగ్ పిడి గణపతిలతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో వివిధ రకాల సమస్యల సంబంధించిన 127 మంది దరఖాస్తుదారుల నుండి స్వీకరించడం జరిగింది. రెవెన్యూ శాఖ 51, పిడి హౌసింగ్ 12, జి డబ్ల్యూ యం సి వరంగల్ 13 దరఖాస్తులు రాగా మిగత వివిధ శాఖలకు సంబంధించినవి 51 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తుదారునికి అర్థం అయ్యేలా చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇప్పటివరకు నిర్వహించిన గ్రీవెన్స్ లో ఇప్పటివరకు స్వీకరించిన మొత్తం 11,221 దరఖాస్తుల్లో 10,349 దరఖాస్తులు పరిష్కరించగా, 872 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వారిని కూడా త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన డిఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈవో జ్ఞానేశ్వర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*



ప్రజావాణి దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తులపైన క్షేత్రస్థాయి విచారణ చేసి సమస్య లను పరిష్కరించి సంబంధిత దరఖాస్తు దారులకి సమాచారం అందించాలన్నారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ సమస్యలపైన కలెక్టర్ ప్రజల నుండి 56దరఖాస్తు లను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖలకి చెందిన అధికారులతో పలుఅంశాలపైన కలెక్టర్ రివ్యూ చేశారు. అనంతరంఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టేలా మండలస్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రొసీడింగ్స్ తీసుకున్నవారి జాబితాను ప్రతీ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని, మండల స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను విజిట్ చేస్తూ మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమన్ నాయక్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డిఎస్ వెంకన్న, డిఆర్డిఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బైపీసీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన మోషన్ విద్యార్థి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



సోమవారం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో హన్మకొండలోని రాజస్తాన్ కోటాకు సంబంధించిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఒల్లోజ హరిహరిణి (2538118220) బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించినట్లు మోషన్ జూనియర్ కాలేజ్ ఛైర్మన్ వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ర్యాంక్ సాధించిన విద్యార్థిని, ఈ విజయం కోసం కృషి చేసిన అధ్యాపకులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు సంక్షేమం కోసమే రైతు నేస్తం

**రైతు నేస్తం ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

*వరంగల్ బ్యూరో, జూన్ 16, ప్రభావతవార్త*



రైతు సంక్షేమ అభివృద్ధి కోసమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు నేస్తం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతుల సౌలభ్యం కోసం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రణాళిక సంఘం కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు సోమవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద రైతు వేదికలో నిర్వహించిన కాన్ఫరెన్స్ను అనుసంధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య తిధిగా పాల్గొని, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు కార్యక్రమం సోమవారం హైదరాబాద్ లో లాంఛనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, మండల వ్యవసాయ శాఖ అధికారి, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.